# సామరస్య శాంతి సంస్కృతి

## సామరస్య శక క్యాలెండర్ :
## సామాజిక ఉనికి నాణ్యత మరియు బాల బాలికల భవిష్యత్తు
## ఉపన్యాసము
## బాల బాలికలు, యువత మరియు భావితరాల వారికి ఒక ఉద్బోధ
## 12 దేశముల నుండి 27 మంది రచయితల యొక్క
## రచనకు తోడ్పడిన అంతర్జాతీయ సహకార రచయితలతో కూడిన
## రచయిత డా॥ లియో సెముష్కో

అద అహరోని, తల్‌గట్ అక్బషెవ్, మరియా క్రిస్టినా అజ్‌కోనా, రైమన్ బచికా, హెరాల్డ్ బెకర్, కెర్రీ బౌడన్, రెనాటో కోర్‌సెటి, గై క్రెకీ, మార్తా రాస్ డివిట్, నినా గోన్చరోవా, డిమిత్రి ఐవషిన్‌సోవ్, తకిస్ లోనిడెస్, అబ్రాం జస్ఫిన్, వ్లాదిమీర్ కెవ్‌టోరిన్, ఎవలిన్ లిండ్‌నర్, రోస్ లార్డ్, జాన్ మెక్కోనెల్, బెర్నార్డ్ ఫిలిప్స్, హిలెరీ రోస్‌మన్, మైత్రేయి బర్ధన్ రాయ్, సుబీర్ బర్ధన్ రాయ్, బెర్నార్డ్ స్కాట్, ఐగర్ షడ్‌కన్, రుడాల్ఫ్ సైబర్ట్, టెటియోనా సెలుటీనా మరియు క్లాడ్ వెజొవ్

పదునాలుగు భాషలలో :

ఇంగ్లీష్, ఎస్పెరాంటో, రష్యన్, స్పానిష్, ఫ్రెంచ్, గ్రీక్, జెర్మన్, పోర్చుగీస్, జపనీస్, చైనీస్, అరబిక్, హిబ్రూ, హిందీ మరియు తెలుగు

**విషయ సూచిక**


1. పీఠిక : విశ్వ మానవాళి కొలమానముగా సామరస్యము మరియు సామరస్య శకమునకు మూలాధారము.
2. సామాజిక సామరస్య నిర్వచనము.
3. సామరస్య శక క్యాలెండర్
4. బహుళవాదం : సహరచయితల సంక్షిప్త వివరణ / సారాంశ పాఠ్యము
5. తొలి స్పందనలు

**జూన్ 21 : విశ్వ సామరస్య దినము**

**ఈ తేది వేసవి సమయ సూచిక**

సామరస్య శక క్యాలెండర్‌లో 'విశ్వ సామరస్య దినోత్సవము' అతి ముఖ్యమైన దినమునకు గుర్తింపు. ఈ శక ప్రారంభము సూచించునది మానవాళిని సామరస్య శాంతి మరియు సుస్థిర వ్యవస్థ వైపుకు ఏకత్రాటి మీద నడిపించే ప్రయత్నమునకు ఒక క్రొత్త క్యాలెండర్ మరియు ఒక నూతన-మానవ ప్రయత్నము అవసరము. సామరస్యము విశ్వ మానవాళి స్వభావమును ప్రకటించును. సమాచార సమాజములో మానవాళికి ఇది విశ్వకాలమానంగా పరిగణించవచ్చును.

------------------------------

ఈ పథకము యొక్క రూపకర్త మరియు సామరస్య శక క్యాలెండర్ సంపాదకుడు

డా॥ లియో సెమష్కో

--------------------------------

## దేశములు - రచయితల విలాసములు

1. ఆస్ట్రేలియా - ఇద్దరు సహరచయితలు - హిలెరీ రోస్‌మన్, కెర్రీ బౌడన్
2. అర్జెంటినా - ఒక సహ రచయిత - మరియా క్రిస్టినా అజ్‌కోనా
3. కెనడా - ఒక సహ రచయిత - క్లాడ్ వెజౌవ్
4. ఇంగ్లాండ్ - ఒక సహ రచయిత - బెర్నార్డ్ స్కాట్
5. ఫ్రాన్స్ - ఒక సహ రచయిత - గై క్రెకీ
6. గ్రీకు - ఒక సహ రచయిత - తకిస్ లోనిడెస్
7. ఇండియా - ఇద్దరు సహ రచయితలు - మైత్రేయీ బర్ధన్ రాయ్, సుబీర్ బర్ధన్ రాయ్
8. ఇస్రాయిల్ - ఒక సహ రచయిత - అడ అహరోని
9. ఇటలీ - ఒక సహ రచయిత - రెనాటో కోర్‌సెటి
10. జపాన్ - ఒక సహ రచయిత - రైమన్ బచికా
11. రష్యా - ఎనిమిది సహ రచయితలు - డిమిత్రి ఐవషిన్‌సోవ్, వ్లాదిమీర్ కెవ్‌టోరిన్, లియో సెమష్కో, టెటియోనా సెలుటీనా, అబ్రాం జెస్‌ఫిన్, నినా గోన్చరోవా, తల్‌గట్ అక్బషెవ్, ఐగర్ షడ్‌కన్
12. అమెరికా - అరుగురు సహరచయితలు - హెరాల్డ్ బెకర్, మార్తా రాస్ డివిట్, రోస్ లార్డ్, జాన్ మెక్కోనెల్, బెర్నార్డ్ ఫిలిప్స్, రుడాల్ఫ్ సైబర్ట్.

ప్రపంచ పౌరుడు - ఎవలిన్ లిండనర్

## తర్జుమా రచయితలు, భాషా సంపాదకుల విలాసములు

1. ఇంగ్లీష్ : మార్తా రాస్ డివిట్, విల్ హునార్డ్, క్లాడ్ వెజౌవ్, రోస్ లార్డ్, లియో సెమష్కో
2. ఎస్పెరాన్టో : రెనాటో కోర్సెటీ, విచెస్లావ్ ఇవనోవ్
3. రష్యన్ : లియో సెమష్కో, నినాగోన్చరోవా
4. స్పానిష్ : మరియా క్రిస్టినా అజ్కోనా
5. ఫ్రెంచ్ : క్లాడ్ వెజౌవ్, గై క్రెకీ
6. గ్రీక్ : తకిస్ లోనిడెస్
7. జర్మనీ : వజిద్ రాగిమోవ్, ఓల్గా బయికోవా, థామస్ స్వదరిక్
8. పోర్చుగీస్ : ఎడోల్ఫ్ అలకుల, సర్గె కుహ్తిన్
9. జపనీస్ : జూలియా బోగ్దనోవా, ఇరీనా దెదుష్కిన్, రైమన్ బచికా
10. చైనీస్ : అన్నా చుజూ, సిరిల్ కోట్కోవ్
11. అరబిక్ : విక్టోరియా షమనోవా, యూజనీ ఫుర్సోవా
12. హిబ్రూ : లియా మిన్స్కీ, ఎకతెరీనా షుహ్మన్

సెయింట్ పీటర్స్బర్గ్

స్టేట్ పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయ ప్రచురణల సంస్థ

**2006**

మొదటి రష్యన్ ప్రచురణ - **2006** - సెయింట్ పీటర్స్బర్గ్ స్టేట్ పాలిటెక్నిక్ విశ్వవిద్యాలయ ప్రచురణల సంస్థ, **2006, 384** పేజీలు

**29, Polytechnicheskaya st., St.-Petersburg, 195251, Russia**

కాపీ రైట్స్ మరియు రచయిత హక్కులు చట్టబద్ధమైనవి.

**ISBN5-7422-1203-8**

మీరు ఏవైనా సలహాలు ఇవ్వదలచినచో సంప్రదించండి.

ఫోన్ : 7-812-5133863

లేదా ఈ-మెయిల్ : semashko4444@mail.admiral.ru

## పాఠ్య సారాంశము

ఈ ప్రసంగము ఒక లక్ష్యసాధన నిబద్ధతను మరియు బాల బాలికలు, యువత, భావితరాల వారికి ఒక మనః పూర్వకమైన పిలుపు. మనము ఒక నూతన శకములోనికి అడుగిడుతున్న సందర్భముగా, భావితరాలవారికి సామరస్య సమాజ స్థాపన ఒక ప్రత్యామ్నాయ ప్రయత్నముగా, దాని సాకారమునకు రూపొందించిన సామరస్య శక క్యాలెండర్ పథకము యొక్క వివరాలను తెలియజేయుచున్నది. ప్రపంచ సమాచార సమాజంలో, సామరస్యమే విశ్వ మానవాళికి ఒక కొలమానంగా అధారభూతమై వుండాలి. ప్రపంచములోని వివిధ దేశాల, విభిన్న సంస్కృతుల కూడలియందు ఉద్భవించినదే ఈ సామరస్య శక క్యాలెండర్. ఈ విభిన్న సంస్కృతులతో పరస్పర సంబంధము కలిగి మరియు కొన్ని మూలభూత విలువలను పంచుకొనుట మాత్రమేకాక సామరస్య విలువలపై దృష్టిని సారిస్తాయి. 12 దేశాలలోని సంస్కృతి మరియు కళారంగాలలోని 27 మంది వైజ్ఞానిక నిపుణులు మరియు క్రియాశీల వ్యక్తులు ఈ సామరస్య శక క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్‌లో 27 సంస్మరణ మరియు సెలవు దినాలు సూచించబడినవి. విభిన్న సంస్కృతులు మరియు నాగరిక దేశాలమధ్య శాంతి, సద్భావన, సామరస్యం పెంపొందించుటకు ఒక వారధిగా ఇది పని చేయునని ఆశించడమైనది. ఈ క్యాలెండర్ యువతకు మరియు బాలబాలికలకు యుద్ధము మరియు శతృత్వమునకు బదులుగా శాంతి మరియు సామరస్య విలువలను బోధించును.

ఈ ప్రసంగము ఐదు భాగములుగా విభజింపబడినది: పీఠిక, సామరస్య నిర్వచనము, సామరస్య శక క్యాలెండర్, సహరచయితల సంక్షిప్త వివరణలు మరియు తొలి స్పందనలు. ఇంగ్లీషు, రష్యన్, స్పానిష్ మరియు ఫ్రెంచ్ నాలుగు ప్రధాన భాషలలో ఈ ప్రసంగము అన్ని భాగములలో ప్రచురింపబడినది. ఎస్పెరాన్టో, గ్రీకు, పోర్చుగీస్, జర్మనీ, జపనీస్, చైనీస్, అరబిక్ మరియు హిబ్రూ భాషలలో మొదటి మూడు భాగముల ప్రసంగము ప్రచురింపబడినది. ప్రసంగ ప్రమాణం కుదించుటకు మరియు ఆర్థిక వనరుల కొరత దృష్ట్యా, ఈ ప్రసంగమును ప్రధాన మరియు అనుబంధ భాషలలోనికి ప్రచురించడమైనది. మొత్తం ఇరువది వివరణలలో కేవలము ఐదింటిని మాత్రమే అనుబంధ భాషలలో ప్రచురించడమైనది. మొత్తం ప్రసంగ పాఠము ఇంగ్లీషు మరియు రష్యన్ భాషలలో మాత్రమే ప్రచురించడమైనది.

### 1. పీఠిక: సామరస్య శకానికి ఆధారముగా సామరస్య భావన విశ్వమానవాళికి కొలబద్ధ

మన అవగాహన ప్రకారం ప్రాచీన పారిశ్రామిక ప్రపంచం మనకు యుద్ధాలు, అసామరస్యము **(disharmony)** మరియు అశాంతిని మిగిల్చింది. ఇప్పుడు అది మరణశయ్యపైన ఉన్నది. ఒక నూతన సామాజిక ప్రపంచ ఆవిర్భావమునకు శ్రీకారం చుట్టబడింది. ఒక నూతన పంథాలో నడిచే మన సామాజిక, ఆధ్యాత్మిక, రాజకీయ మరియు ఆర్థికాధారిత జీవన వ్యవస్థ నిర్మాణము సార్వత్రిక నిష్పక్షపాత సమాచార ప్రసారం మీద ఆధారపడి ఉండును. ప్రపంచ సమాచార సమాజం ఒక వినూత్న, విశ్వ మానవాళిని అభివృద్ధి చేయును. విశ్వవ్యాప్త సమాచార ప్రసారము వలన విశ్వ మానవాళి రూపొంది తద్వారా మరింత విశ్వవ్యాప్త సామాజిక వ్యవస్థ, సామాజిక సామరస్యమును పునరుద్ఘాటించును. ఇది మానవాళికి పూర్వము నుండి అన్ని సంస్కృతులలో అంతర్గత మార్గదర్శిగా వెన్నంటుతూ ఉన్నది. కాని దాని ఆవశ్యకత ఇప్పుడిప్పుడే బాహాటమవుతున్నది.

**2500** సంవత్సరముల క్రితమే ప్రాచీన తత్వవేత్త ప్రొటాగొరస్ మానవత్వమంటే ఏమిటో తెలియచేశాడు: 'ఈ మొత్తం సృష్టి మానవాళి జీవితానికే ఆధారమైనది, వారు ఎలా జీవించాలో, ఎలా జీవించకూడదో కూడా తెలుపుతుంది'. అతని నిర్వచనం గతంలోని సామరస్యరహిత సమాజాన్ని ఉద్దేశించి తెలుపబడినది. వ్యక్తిగత ప్రపంచము మరియు స్వంత విషయాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వటం వలన కేవలం ఏకపక్ష, సామరస్య రహిత సమాజం ఏర్పాటుకు దారితీసింది. స్వంత విషయాల ప్రాధాన్యత వలన వ్యక్తుల మధ్య అపోహలు, అపశృతులు బయలుదేరి సమాజము క్రమబద్ధతను కోల్పోయేలా చేసింది. ఇలాంటి ప్రవృత్తులను పరిశీలించిన హాబ్స్ అనే తత్వవేత్త 'ఒకరిపై ఒకరు యుద్ధానికి దిగటమే' సమాజ స్వభావంలా గోచరిస్తోందని, అందువలన మనుష్యుల మధ్య ద్వేషాగ్ని జ్వాలలు చెలరేగటం, మతాలు, సంస్కృతులు, నాగరికతల మధ్య వైషమ్యాలు బయలుదేరటం, ఆస్తి, వృత్తి, వయస్సు, లింగభేదం ప్రాతిపదికగా విభేదాలు, వైషమ్యాలకు దారితీస్తుందని తెలియచేశారు. స్వంత విషయాల ప్రాధాన్యత వలన స్వంత లాభాన్నాశించే స్వార్థపరుల, సామరస్యరహిత సమాజము ఏర్పడును. స్వంత విషయాలు, విలువలు, ప్రాధాన్యతలను మరియు వాటిద్వారా మానవతా విలువలను మానవులే నిర్ణయిస్తారు.

మన శతాబ్దంలో వ్యక్తిగత విషయాలనుండి విశ్వవ్యాపక సమాచారము (ఇంటర్‌నెట్ ద్వారా అందరికి అందుబాటులో విశ్వవ్యాప్తమైన విషయ ప్రసారము) నకు పరిణామము జరుగుచున్నది. వ్యక్తిగత, ఏకపక్ష, ఏకముఖ మానవ మరియు సామరస్య రహిత సమాజమునుండి, విశ్వవ్యాప్త, సర్వమానవ, సామరస్యపూరిత సమాజం వైపు మరియు సామరస్యలేమి నుండి సామరస్యభరిత శకము వైపు మరలుతున్నది. సమాజ వ్యవస్థలోనే కొట్టొచ్చినట్లు మార్పును తెస్తున్నది. ఇదంతా విశ్వవ్యాప్తమైన సమాచార ప్రసారము మరియు సామరస్యపూరిత ప్రపంచ వ్యవస్థాపనపై ప్రాధాన్యత కనబరచటం వలన జరుగుతున్నది. **సామరస్య ప్రాతిపదికన, బహుముఖ, వివిధ మతములు, సంస్కృతులు, నాగరికతల మధ్య సామరస్యము, సదవగాహనలు కన్పించే దిశగా సాగుతున్నది.** ఇది సమాచార యుగము. ప్రతి నాగరిక పౌరుడి విధివిధానము, నిర్ణయరీతి అతడు/ఆమె భౌగోళికంగా లభించే విషయ సమాచారమును వినియోగించే విధము పై ఆధారపడి ఉండును. వ్యక్తిగత విషయ ప్రసరణము వలన అసమానత, అపశృతులు, సామరస్యలేమి కలిగిన సమాజం ఏర్పడుతుంది. ప్రపంచవ్యాప్త విషయ ప్రసారము వలన సామాజిక సామరస్యము, సుహృద్భావములను పెంపొందగలదు. విశ్వవ్యాప్తంగా అందరికీ అందుబాటులో ఉండే ప్రపంచ విషయ సమాచార ప్రసారము ప్రపంచ సామరస్య సమాజ వ్యవస్థ నిర్మాణానికి మూలశక్తి. విశ్వవ్యాప్త సమాచారం లభ్యమగుట వలన, మానవాళి ప్రపంచ సమాజములో సామరస్యము, సద్భావనతో కలసిమెలసి జీవించుటకు వీలగును. ఈ భౌగోళిక సమాచార సేకరణలో, ఈ మారుతున్న ముఖ్య దశలో యువత మరియు పిల్లల పాత్ర ప్రధానమైనది. ఇప్పుడిప్పుడే కళ్ళు తెరుస్తున్న, క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ సామరస్య, శాంతి సంస్కృతి యుగానికి నేటి బాలబాలికలు, యువతీయువకులే ఆశాజ్యోతులు, అగ్రగాములు. సామరస్య శక క్యాలెండర్‌లో మానవాళి గుర్తించి, వర్తించుటకు ప్రయత్నిస్తున్న శాంతి, సామరస్యతల ప్రాధాన్యతను ప్రశంసించే **27** జ్ఞాపకార్థ దినోత్సవములు జరుపుకొనుటకు పొందుపరచబడినవి.

**27**మంది శాస్త్రవేత్తలు, క్రియాశీలుర సమిష్టి తత్వచింతన, కృషి వలన ఈ సామరస్య యుగ స్థాపనకై గుర్తుంచుకొని వర్తించుటకై సామరస్య శక క్యాలెండర్ రూపొందించారు. పిల్లలు, యువకులు, భావితరాలవారు ఈ ప్రపంచ శాంతి, సామరస్య సమాజ నిర్మాణ ఆవశ్యకతను గుర్తించుటకు సంవత్సరము పొడవునా సామరస్య భావనను గుర్తుచేసే కొన్ని ప్రత్యేక దినోత్సవాలు జరుపుకోవాలి. అణుయుద్ధ భయాలు, హింసాకాండలు, ఉగ్రవాదుల విధ్వంసక చర్యలు, ధనిక, పేద దేశముల మధ్య ఆర్థిక అంతరాలు, పర్యావరణ కాలుష్యం, మానవాళి స్వయం వినాశనానికి దారి తీసే దుష్టపరిణామాల

నేపథ్యంలో ఈ విశ్వమానవ శాంతి సామరస్య సమాజ స్థాపన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ ప్రయత్నంలో అందరం చేతులు కలిపి కృషి చేయాలి.

ఈ బృహత్ ప్రణాళికా రచనలో ఎందరో నాకు సహాయం చేశారు. అందరికీ కృతజ్ఞతలు. సామరస్య శక క్యాలెండర్ రూపొందించుటలో నాకు సహకరించిన మరియు ప్రపంచ ప్రేమ దినమును సూచించిన హెరాల్డ్ బెకర్ గారిక్కి అద అహరోని సూచించిన నవీన శాంతి సంస్కృతి భావనక్కు రుదాల్ఫ్ సైబర్ట్ అందించిన అతి ముఖ్యమైన ధార్మిక భావన తో కూడిన స్వర్ణ నియమావళిక్కి విశ్వ చిహ్నాలు సూచించిన రైమన్ బచికాక్కు భూమి ధర్మకర్త, భూమి దినము యొక్క స్థాపకులు మరియు 'ఆశా నక్షత్రం', **91** సంవత్సరాల జాన్ మెక్కోనెల్‌క్కు నినా గోన్చరోవా, క్లాడ్ వెజొవ్ మరియు తల్‌గట్ అక్చషెవ్ వారి మానవాళి చైతన్య స్రవంతి సంస్కృతి మరియు పర్యావరణ పరిరక్షణ తేదీలక్కు టెటియోనా సెలుటీనా, కెర్రీ బౌడన్, మైత్రేయి బర్ధన్ రాయ్ మరియు సుబీర్ బర్ధన్ రాయ్ వీరు పిల్లల భావ ప్రకటన దినం, ఆశావహ వాతావరణం, ప్రేమ, మరియు శారీరక, మానసిక అంగవైకల్యం హక్కుల పరిరక్షణా దినాలుగా సూచించారు. సామరస్య క్యాలెండర్‌కు సూచించబడిన ప్రతి తేది ఒక కలికితురాయి. ప్రతి రచయిత ప్రతిపాదించిన దినము తగిన రీతిలో ఎన్నటికీ గుర్తుండిపోయేలా సూచించారు. ఈ క్యాలెండర్ అనువాదకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. స్పానిష్ భాషలోనికి అనువదించిన మరియా క్రిస్టినా అజ్‌కోనాకు, ఫ్రెంచి భాషలోనికి అనువదించిన క్లాడ్ వెజొవ్‌కు, గ్రీకు భాషలోనికి అనువదించిన తకిస్ లోనిడెస్‌కు, ఎస్పెరాంటో భాషలోనికి అనువదించిన రెనాటో కోర్‌సెటికి మరియు ఇతరులందరిక్కీ సంబంధిత సంపాదకులకు : క్లాడ్ వెజొవ్, విల్ హునార్డ్, మార్తా రాస్ డివిట్, రోస్ లార్డ్ మరియు ఇతరుల్కు సంబంధిత కళాకారులు : హిలెరీ రోస్‌మన్, నినా గోన్చరోవా మరియు క్లాడ్ వెజొవ్. అలాగే నా సహధర్మచారిణి శ్రీమతి లూసీ నాకు ఈ మహోన్నతమైన కార్యం పూర్తిచేయటానికి అందించిన ప్రేమ, సహనం మరియు సహకారాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఈ కార్యం మా ప్రేమకు చిహ్నంగా రూపుదిద్దుకుంది.

**లియో సెమష్కో :** స్టేట్ కౌన్సిలర్ ఆఫ్ సెయింట్ పీటర్స్‌బర్గ్, పి.హెచ్.డి., సోషల్ ఫిలాసఫర్ మరియు సోషియాలజిస్ట్కు డైరెక్టర్ : టెట్రా సోషియాలాజికల్ ఇన్‌స్టిట్యూట్, IFLAC, రష్యా మరియు ఇంటర్నేషనల్ వెబ్‌సైట్ "A New Culture of Peace from Social Harmony and Children's Priority"
**www.peacefromharmony.org**

**మే 31, 2006**, సెయింట్ పీటర్స్‌బర్గ్, రష్యా.

## 2. సామాజిక సామరస్య నిర్వచనము

విశ్వవ్యాప్త సమాచార ప్రసారం ఆధారంగా సామాజిక సామరస్య భావన సామాజిక శాస్త్ర మరియు తత్వ చింతన దృష్ట్యా ప్రాధాన్యత సంతరించుకున్నది. సామరస్యము రెండు విధములు. (1) బాహ్యమైనది లేదా విధి నిర్వహణాపరమైనది. (2) ఆంతరంగికమైనది లేదా నిర్మాణాత్మకమైనది (సామాజిక సమూహాలు మరియు వర్గాలు) వాటి సామాజిక నిర్మాణ వైశిష్టత. ఈ విధంగా విధి నిర్వహణ మరియు నిర్మాణగతము అనే రెండు విధాలుగా సామరస్యభావనను నిర్వచించవచ్చును.

సామరస్య భావన యొక్క నిర్వహణా నిర్వచనం సంక్షిప్తంగా ఈ క్రింది విధంగా తెలియచేయవచ్చు.

## సామాజిక సామరస్యములో ఇమిడియున్న అంశాలు:

-సమన్వయముద్వారా, చర్చలద్వారా సమతూలన దృష్టిలో వైవిధ్యంలో ఐక్యతను దర్శించుటకు **అన్వేషణ.** వైవిధ్యంతో, క్రమబద్ధతతో కూడిన సామరస్య ఐక్యతను దర్శించుటయే సామరస్యయుత శాంతి వ్యవస్థ నిర్మాణానికి పునాది.

- వైవిధ్యంలో **సామరస్య క్రమబద్ధత** అనగా అంతర్గత సంఘర్షణలను వేరుచేయుటయే కాక, వాటిని హింసతో సాధించే ప్రయత్నాలను విరమింప చేయడం, హింసాత్మక మనోవైఖరిలో అంతర్గత వైవిధ్యమయ సంఘర్షణలను పరిష్కరించుటకు ప్రయత్నించుట, వైవిధ్యములో శాంతియుత ఐక్యతను సాధించడము.

- 'శాంతి కావాలా? యుద్ధానికి సన్నద్ధం కండి' అనే మూలసూత్ర ప్రకటన బదులు 'శాంతి కావాలా? సామరస్యతను సృష్టించు' అన్న **ప్రకటన వాక్యమునకు** ప్రాధాన్యత.

- యుద్ధంద్వారా మానవాళి తనను తాను సర్వనాశనము చేసుకునే యుద్ధ సంస్కృతికి ఒక **ప్రత్యామ్నాయం.**

- వివిధ సంస్కృతుల, మతాల, ప్రజల, నాగరికతల మధ్య సామరస్యంతో కూడిన **శాశ్వత** శాంతి. యుద్ధాలను, సంఘర్షణలను, మోహరింపులను అడ్డుకుంటూ సామరస్యము మరియు ఐక్యత దిశలో వారు సాధించిన విజయాలు, విశిష్టతలను కాపాడుట.

- తరతరాలుగా సామరస్యత కొరవడిన సైనిక వ్యవస్థను ఆర్థిక, రాజకీయ, శాస్త్రీయ, విద్యారంగాల పరంగా పునర్ **వ్యవస్థీకరించుటకు** (re-orientiation). యువత పాత్ర ప్రధానంగా సామరస్యమైన శాంతియుత వ్యవస్థాపనకు ప్రాధాన్యత ఇవ్వాలి.

- పిల్లల యెడల ప్రేమ, వారి భవిష్యత్తు పాత్ర, యువత, స్త్రీ, పురుష, భావితరాల వారి పాత్రలమీది విశ్వవ్యాపక విశ్వాసము (global belief) కొరకు చేసిన **వాగ్దానము.**

- ప్రస్తుత యధాతధ స్థితికి క్షంతవ్యతను తెలుపుకునే సమాజశాస్త్రాలనుండి వైదొలగడము మరియు వివిధ తరగతులు మరియు వర్గాలతో సామరస్యముతో కూడిన సహజ వ్యవస్థ కలిగి, సమిష్టిగా సామాజిక సామరస్యతా సిద్ధికి కృషి చేసే వ్యవస్థను కనుగొనాలి.

- ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొనే దృఢనిశ్చయము: ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న పర్యావరణ, ఇంధన, పౌష్టిక ఆహార, అధిక జనాభా వగైరా సమస్యలను యుద్ధోన్మాదముతో

కాక నాగరిక దేశాలన్నీ శాంతియుత సమూహాలద్వారా పరిష్కరించుకొనుట.

– ఒక నాణ్యమైన నవ సమాజ ఉనికి ఏర్పాటుకు సామాజిక జీవనము ఒక నూతన శ్రేష్ఠమైన వ్యవస్థను నిర్మిస్తుంది.

– సంతులిత, సమన్వయ, బహుముఖ ప్రపంచ వ్యవస్థను ఒకే “భౌగోళిక గ్రామం” గా తీర్చిదిద్దుట.

– సహజసిద్ధంగా ఏర్పడే సామరస్యయుత మరియు శాంతియుత సామాజిక వర్గముల ప్రాతిపదికగా సకల మానవాళి వివిధ జాతి విభేదాల మధ్య నిలకడ కలిగిన గతిశీల సంతులనము సాధించుట.

– పరస్పర సహకారంతో చర్చలద్వారా సమ్మతించుట మరియు భాగస్వామిక సూత్రాల ఆధారంగా బాలురు, యువత, పెద్దవారి ప్రయత్నములమీద సామరస్య వ్యవస్థ సూచించే సమిష్టి వ్యూహ రచన.

## సామరస్య శకమునకు సంబంధించిన క్యాలెండర్ :

భౌగోళిక సామాన్య సమాచార సమాజములో మానవాళి సామరస్యభరిత సామాజిక వ్యవస్థను సూచించే ఒక ప్రధాన చిహ్నము

– జాతిపరమైన యుద్ధాలు, మతపరమైన వైషమ్యాలు, నాగరిక దేశాల మధ్య సంఘర్షణలకు అద్దం పట్టే రెండువేల సంవత్సరాల చరిత్ర గల సామాజిక అస్తవ్యస్థత, సామరస్యలేమిని ఖండించుట

– నూతన శకములో సైనిక సంబరాలు, సైనిక స్మారక దినోత్సవాలకు ప్రత్యామ్నాయ విధానాలను కనుగొనుట

– సామరస్య ప్రపంచ సత్సంబంధాలు, క్రమబద్ధ వ్యవస్థ నిర్మాణానికి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణాల మధ్య సాంస్కృతిక ప్రాతిపదికగా సామాజిక సామరస్యతను సాధించుట

– సాంస్కృతికంగా వైవిధ్యమయమైన మానవాళి అంతటికీ వర్తించే మానవతా విలువల పట్టి మరియు అతి ముఖ్యమైన చారిత్రాత్మక దినముల కోశమును తయారు చేయుట

– గడిచిన కాలానికి సంబంధించిన క్యాలెండర్‌లోని పరస్పర శాంతి, సహకారాలను తెలిపే ముఖ్య చారిత్రాత్మక దినములను పొందుపరచుట

– సామరస్య శకములోనికి ప్రవేశించుటకు అవసరమైన శాంతి నూతన సంస్కృతి ప్రతీకను రూపొందించుట మరియు

– యుద్ధాలు, శత్రుత్వాలు సూచించే చారిత్రక దినములకు బదులు ప్రతి దినము శాంతిని కాంక్షించే దినముగా పరివర్తన కలిగించి, సామరస్య సామాజిక వ్యవస్థలో జీవిస్తున్న మానవాళి ఆశావహ ఊహాచిత్రాన్ని స్పష్టంగా దర్శించాలి.

## సామరస్య శక క్యాలెండర్‌లోని అన్ని దినోత్సవాల తేదీలకు జూన్ 21 వ తేదీ ప్రపంచ సామరస్య దినము తలమానికమైనది

సమాజంలో సామరస్య సంస్థను కార్యాచరణ క్రమంలో చూస్తే అది అందరికీ అందుబాటులో ఉండి, అందరూ అర్థం చేసుకునే సామాన్య విషయమని బోధపడుతుంది. సామరస్య సమాజ స్థాపనను నిర్మాణాత్మక నిర్వచన దృష్టితో చూస్తే దాని స్థాపనకు ఒక నిర్దుష్ట సామాజిక, తాత్విక సిద్ధాంతాలు, మార్గాల ఆవశ్యకత కనబడుతుంది. ఈ వివిధ బహుముఖ వైవిధ్య విధానాలు, మార్గాలను సామాజిక నిర్మాణ దృష్టితో చూస్తే దాని అవగాహనకు సుదీర్ఘ చర్చ అవసరమనిపిస్తుంది. ఈ విషయాన్ని గురించి మా ఆఖరి రెండు భాగాలలో సంక్షిప్తంగా వివరించబడింది.

## 3. సామరస్య శక క్యాలెండర్

### భావితరాల బాలబాలికలకు మరియు యువతకు
### సార్వజనిత సమాచార సమాజ సామరస్య శకమునకు స్వాగతము
### నిబద్ధత మరియు నివేదన

### ఉపోద్ఘాతము

చిన్న పిల్లలు మరియు మనుమల యెడల ప్రేమ కలిగి, మన భూగోళములోని పిల్లల భవిష్యత్తు గురించిన ఆవేదనతో, నూతన శాంతి సంస్కృతి ప్రధాన విలువ అయిన సామరస్యము ప్రాతిపదికగా, 12 దేశాలలోని 27 మంది సహ రచయితలు, కళాకారులు, సాంస్కృతిక క్రియాశీల ఉద్యమకారులు, అన్ని దేశ నాగరికతలు, మతాలకు సంబంధించిన వారము ఈ క్రింది నిర్ణయాలను తెలియచేస్తున్నాము

• ప్రపంచ యువత, పిల్లలు, భవిష్యత్తు తరాలవారు ముఖ్యంగా నవ యువ తల్లి తండ్రులు, భవిష్యత్తు తల్లి తండ్రులను ఉద్దేశించి ఈ క్రింది విధముగా తెలియచేస్తున్నాము

• సామరస్య సమాచార సమాజ ఆవిర్భావం సందర్భంగా, ఈ సామరస్య శక క్యాలెండర్‌లో 27 తేదీలను సామరస్యము, ప్రేమ, శాంతి తదితర విశ్వమానవ విలువలను గుర్తు చేసుకొని అన్ని దేశాల సంస్కృతులు, మతాలు, జాతులు, నాగరికతలు స్వీకరించు రీతిలో, ఈ దినోత్సవాలు రూపొందించబడినవి

• భావి తరాల వారికి ఉపయుక్తంగా ఉండుటకై ఈ క్యాలెండర్‌ను మరింత మెరుగులు దిద్ది ఆచరణ యోగ్యంగా అభివృద్ధి చేయాలి. ఈ నూతన క్యాలెండర్‌కు నూతన తత్వవిధానము, విశ్వదృష్టి సిద్ధాంతము అవసరము. కాని, సామాజిక సామరస్యానికి సంబంధించిన నిర్మాణము మరియు అందలి పాత్రధారుల గురించిన సామాన్య అవగాహన

మనకు లేదు. అందరికి వివిధ సైద్ధాంతిక దృక్పథాలు కలవు. ముఖ్యంగా యువతతోపాటు మనందరం కూడా చర్చించుకుని, ఆధ్యాత్మిక గోష్ఠులలో పాల్గొనుట ద్వారా మాత్రమే ఈ నూతన శాంతి సంస్కృతి క్యాలెండర్ యొక్క తత్వము/వాదము అవగాహన చేసుకొనుటకు సాధ్యమగును. మీ అందరి నిత్య జీవితంలోని శాంతిని ప్రభావితం చేయు నిర్ణయాలు తీసుకొనుటలో, సాంస్కృతిక అంశములు, మీ ఆలోచనారీతి, మీ ఎంపికలు, మీ కార్యాచరణ, రూపకల్పనలో సహ రచయితగా మీ పాత్ర అవసరము.

• ఈ కృషిలో మీరు చురుకుగా పాల్గొని, ఈ ప్రయత్నము సఫలీకృతమగుటకు మీ ఊహలు, కార్యాచరణ, వ్యూహరచనలతో మీ వంతు కృషికై మా ఈ విన్నపము. మీ అభిప్రాయాలను మా వెబ్‌సైట్ www.peacefromharmony.org/?cat=en_c&key=132 "సామరస్యము మరియు పిల్లల ప్రాధాన్యత ప్రాతిపదికగా" నూతన శాంతి సంస్కృతి అనే అంశములకు వ్యక్తపరచవలెను. మా విజ్ఞాపనకు/నిబద్ధతకు ప్రపంచ దేశాలలోని విజ్ఞానవేత్తలు, కళాకారులు, సాంస్కృతిక క్రియాశీలురు పాల్గొనాలని ఆశిస్తున్నాము. వ్యక్తి నిత్య జీవితంలోని సంఘర్షణ సంస్కృతి సంప్రదాయము నుండి భౌగోళిక సమాచార ప్రపంచము శాంతి, సామరస్య సంస్కృతి సంప్రదాయంలోనికి సైద్ధాంతికంగా మారాలి.

## సామరస్య క్యాలెండర్

ప్రతి నాగరిక దేశం చారిత్రాత్మకంగా ముఖ్యమైన సంఘటనలను స్మరించుటకై క్యాలెండర్‌లో కొన్ని తేదీలను సూచిస్తుంది. దైనందిన జీవితానికి మార్గదర్శిగా, కొన్ని ముఖ్యమైన సాంస్కృతిక విలువలను గుర్తు చేయుటకు క్యాలెండర్ దోహదం చేస్తుంది. 'శాంతిని ఆశించినచో, సామరస్యాన్ని వెదకాలి' అనే భావప్రేరణలో సామరస్య శక క్యాలెండర్ రూపొందించబడుతుంది. 'శాంతిని ఆశించినచో, యుద్ధానికి సంసిద్ధులు కండి' అనే ప్రతికూల భావన ఏదైతే నేటి సమకాలీన సమాజంలో ఉందో, ఏయుద్ధ సంస్కృతి దృక్పథము ఉందో, దానిని పారద్రోలాలి. 20వ శతాబ్దం మధ్యభాగంలో నూతన సమాచార యుగ సంధిలో ఈ నూతన శాంతి సంస్కృతిని స్మరించుకొనే క్యాలెండర్ రూపుదిద్దుకుంది. తూర్పు, పశ్చిమ దేశాలు సాధించిన విజయాలు, శోధించి తెలుసుకున్న సత్యాలు సమన్వయం ఆధారంగా ప్రాచీన సంస్కృతి నుండి స్ఫూర్తిని పొంది, క్రమేణా కష్టతరమైనను అందులోనుండి సామరస్య శాంతి అనే నూతన సంస్కృతి జనించినది. 'సామరస్యము' అనే భావన, స్వప్నము పాశ్చాత్య దేశ తత్వవేత్తలైన హోమర్, పైథాగరస్, ప్లేటో మరియు లేబ్‌నిజ్ మరియు తూర్పు దేశాలలో బౌద్ధ మరియు కన్‌ఫ్యూషియస్ తాత్విక చింతన సంప్రదాయాల నుండి ఉద్భవించినది. విశ్వవ్యాప్తమైన పునాది అయిన 'సామరస్య విలువ' ఆధారముగా ఈ సమకాలీన సమాచార యుగంలో నూతన ప్రపంచ విశ్వసమాజమును స్థాపించ వీలగును. గతంలో సామరస్యము అనే భావనను సాకారము చేయుట సాధ్యము కాకపోయినను, ఆధునిక సమాచార సమాజము సామరస్య భావన సాకారమగుటకు సానుకూల అవకాశాలను ఏర్పరుస్తోంది. పారిశ్రామిక సమాజంలో జనబాహుళ్య వార్తా ప్రసారము, జనబాహుళ్య రవాణా సౌకర్యాలు సాధ్యమయినట్లే, పారిశ్రామిక ప్రగతి సాధించిన ఆధునిక యుగము మానవాళిని అణుశాస్త్ర మారణహోమానికి గురి చేయటానికి సిద్ధంగా ఉన్న సమాచార యుగంలో సామరస్య భావన సాకారమగుట సాధ్యము. పారిశ్రామిక ప్రగతి సాధించిన ఆధునిక యుగము మానవాళిని అణుశాస్త్ర మారణహోమానికి గురిచేయుటకు సిద్ధముగా ఉన్న, మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లిన ఈ అభద్రతా వాతావరణంలో సామరస్య శాంతియే ప్రత్యామ్నాయ పరిష్కారం. తన మనుగడకు ఆధునిక సమాచార యుగము 'సామరస్యమును' తన ధ్యేయంగా ఉంచుకోవాలి, లేని ఎడల దాని ఉనికికి ముప్పు వాటిల్లుతుంది.

'సామాజిక సామరస్యము మరియు పిల్లల ప్రాధాన్యత ఆధారంగా నూతన శాంతి సంస్కృతి' అనే శీర్షిక మీద అంతర్జాతీయ మరియు బహుళ సంస్కృతుల వెబ్‌సైట్ (www.peacefromharmony.org) లో సామరస్య సంస్కృతికి సంబంధించిన సైద్ధాంతిక వివరణపై లోతైన విశ్లేషణ వివరాలు చదివి తెలుసుకొనగలరు. ప్రపంచములోని అన్ని ప్రధాన మతాలు, **27** నాగరిక దేశాలలోని **140** మంది సహ రచయితల భావాలను కలుపుతూ ఈ వెబ్‌సైట్ **2005** సంవత్సరములో ఫిబ్రవరి నెలనుండి ప్రశంసనీయమైన కృషి చేస్తున్నది. ప్రపంచ ప్రసిద్ధ కవి మరియు శాస్త్రజ్ఞులైన అడా అహరోని స్థాపించిన అంతర్జాతీయ సాహిత్యము మరియు సాంస్కృతిక శాంతివేదిక (International Forum for the Literature and Culture of Peace - IFLAC) స్ఫూర్తితో ఈ వెబ్‌సైట్ రూపొందించడమైనది. ఈ వెబ్ సైట్ 'IFLAC' PAVE PEACE ("ఇఫ్‌లాక్" శాంతికి మార్గము) అను ఉద్యమం కొనసాగుతున్నది, కాని దీనిలో వైవిధ్యమైన వివరణల ద్వారా 'సామరస్య శాంతి' భావనను పరిశీలించడము, దానిని సాకారము చేయు విధాలను చర్చించుట జరుగుతున్నది. వివిధ కోణాల నుండి పరిశీలించిన భావాల క్లుప్త వివరణ.

**అడ అహరోని** 'అవగాహన వారధులు', ప్రజల మధ్య, దేశముల మధ్య పరస్పర గౌరవం, లింగవివక్షత లేని సమానత అనే భావాల ఆధారంగా నూతన యుద్ధరహిత, సామరస్య భరిత, శాంతి సంస్కృతి సిద్ధాంతం, కార్యాచరణ విధానముపై పరిశోధన ప్రారంభించారు.

**మార్తా రాస్ డివిట్** పాత వ్యవస్థలు క్రొత్త వ్యవస్థలుగా మార్పు చెందుతున్న సందర్భంలో వివిధ ప్రభావాల సమన్వయీకరణ మరియు అధికారము పంచుకొనుట అనే అంశాల మీద సిద్ధాంతీకరణ జరుపుతున్నారు.

**రైమన్ బచికా** వివిధ మతాల మధ్య మతసామరస్యము కల్పించే విశ్వ వ్యాప్త విలువలు, ప్రతీకలకు సంబంధించిన సిద్ధాంతమునందు ఆసక్తి కనబరుస్తున్నారు.

**హిలెరీ రోస్‌మన్** మానవ హృదయ స్పందనలమధ్య సామరస్యయుత భావప్రకటన దిశగా సిద్ధాంత రూపకల్పన యందు నిమగ్నమై యున్నారు.

**రోస్ లార్డ్** సామాజిక సామరస్యతకు ముందు షరతుగా 'ఆకలి' సమస్యను ఎదుర్కొనడం మరియు మాతృమూర్తుల మధ్య సమైక్యతను పెంపొందించే దిశగా పరిశోధన సాగిస్తున్నారు.

**ఎవలిన్ లిండ్‌నర్** హుందాతనముతో ఉన్న సామరస్య సమాజ స్థాపనకు ముందు-షరతు అయిన మానవులను కించపరచడాన్ని, అవమానపరచడాన్ని అడ్డుకొనే మానవ సమాన ఔన్నత్యము అనే సిద్ధాంత రూపకల్పనలో నిమగ్నమై ఉన్నారు.

**బెర్నార్డ్ ఫిలిప్స్** ఇంతవరకు కొనసాగిన నిశ్చల వర్గీక్రమణ ప్రపంచదృష్టినుండి, సామాజిక దృగ్విషయ అవగాహనకు విశాల దృష్టితో సంభాషణలు, చర్చలు, స్వేచ్ఛ భావప్రకటన వెబ్‌సైట్ ద్వారా ప్రోత్సహించు పద్ధతికి ప్రాధాన్యత.

**బెర్నార్డ్ స్కాట్** సామరస్య వ్యవస్థ స్థాపనకు కంప్యూటరీకరణ పద్ధతి ద్వారా సాధ్యత గురించి సిద్ధాంత రూపకల్పన చేస్తున్నారు.

**రుడాల్ఫ్ సైబర్ట్** సర్వ మతసారమైన 'స్వర్ణసూత్రము' ఆధారముగా మతాల సామరస్య సాహచర్య సిద్ధాంతమును రూపొందిస్తున్నారు.

**హెరాల్డ్ బెకర్** 'ప్రపంచప్రేమ దినము' ఆచరణ ద్వారా సామరస్యత నెలకొల్పు భావనను రూపొందించున్నారు.

**కెర్రీ బౌడన్** సామరస్య ప్రపంచమును సాకారము చేసుకొని తద్వారా పిల్లలకు ఆశావహ వాతావరణము కల్పించే భావనను రూపొందిస్తున్నారు.

**రెనాటో కోర్‌సెటి** ప్రపంచ ప్రజలందరి మధ్య శాంతి, సామరస్యము, సౌభ్రాతృత్వమును 'ఎస్పెరాన్టో' అనే అంతర్జాతీయ భాషా మాధ్యమముగా సాధించుటకు భావరూపకల్పన చేస్తున్నారు.

**లియో సెముష్కో** పిల్లలు మరియు యువత ప్రాధాన్యముగా వివిధ సామాజిక వర్గ వలయ ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని, సామాజిక సామరస్యతకు సంబంధించిన చతుష్పాద (టెట్రా) సమాజశాస్త్ర సిద్ధాంత రూపకల్పనలో నిమగ్నమై ఉన్నారు.

పాఠకులు సామరస్య శాంతి సంస్కృతి గురించి మరింత వివరంగా తెలుసుకొనుటకూ, తత్సంబంధిత ఆశయాలు మరియు సిద్ధాంతాలూ రచయితల సొంత వాగ్మూలాలు, వారవలంబించిన పద్ధతులు ఈ దిగువ పేర్కొనబడినవి, అంతే కాకుండా సంబంధిత వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చును. తద్వారా సామరస్యం మరియు శాంతి సందేశాన్ని ముందుకు తీసుకెళ్ళదానికి ఒక అవకాశం ఏర్పడుతుంది.

సమన్వయ, సమిష్టి కృషి ద్వారా, సానుకూల చర్చల ద్వారా సామరస్య శాంతి స్థాపన వివిధ సైద్ధాంతిక, సాంస్కృతిక స్వరాల ఏకైక లక్ష్యము. ముఖ్యంగా బాల బాలికలు, యువత వెబ్‌సైట్ చర్చలో పాల్గొనాలని మా ఆకాంక్ష. ఇటువంటి కృషి చేయకపోతే ద్వేషం, అవమానము పొందడం, అసహనం, యుద్ధకాంక్ష మీద మనసు కేంద్రీకృతమై మానవ మనుగడకే ముప్పు వాటిల్లగలదు. అవగాహనకు అవకాశములు కల్పించుటద్వారా సామరస్యతను సాధించగలం. సామూహిక ఎంపిక, సమిష్టి కృషి వలన ఇది సాకారమౌతుంది. వివాదములను సాంప్రదాయ, సైనిక పద్ధతిలో కాక సరికొత్త సామరస్యము, శాంతియుత మనోవైఖరితో పరిష్కరించుకోవాలని మేము అర్థిస్తున్నాము.

ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికము, పర్యావరణ కాలుష్యము, జనాభా విస్ఫోటనము, ఇంధన కొరత, ఆహార కొరత, అభద్రత వగైరా సమస్యలను శాంతియుత వాతావరణంలో మాత్రమే సామరస్యంతో పరిష్కరించుకొన వీలగును. శాంతియుత, సామరస్య సాధన ఏకైక లక్ష్యము ఉన్నాకాని, మానవాళి నిర్మాణాత్మకమైన నిర్ణయాలు

తీసుకొనలేదు. సంఘర్షణద్వారా కాక సామరస్య పథముద్వారానే శాంతిని స్థాపించగలం. **యుద్ధాలు ఆపి సామరస్యంతో ప్రపంచ శాంతిస్థాపన సవాలును ఎదుర్కొనమని నేటి యువతకు మేము పిలుపునిస్తున్నాం.**

బహుముఖ సాంస్కృతిక వాతావరణం మరియు వివిధ భాషల భావ ప్రకటనలకు అవకాశం ఇచ్చిన మా వెబ్‌సైట్‌లో ఏర్పరచిన నూతన శాంతి సంస్కృతి క్యాలెండరు వైవిధ్యమైన భావ శృతుల సంవేదన సృష్టించుటకు ప్రయత్నించుచున్నది. భావ శృతుల సంవేదన సృష్టికి సంబంధించిన కొన్ని తేదీలు. ఉదా..

హెరాల్డ్ బెకర్ (U.S.A) చే 2004 లో ఏర్పరచిన లవ్ ఫౌండేషన్ ద్వారా మే 1వ తేదీన ప్రపంచ ప్రేమ దినోత్సవము అంతర్జాతీయంగా జరుపుకొనబడును **(www.thelovefoundation.com);**

1999లో స్థాపించిన "ఇంటర్‌నేషనల్ ఫారమ్ ఫర్ లిటరేచర్ & కల్చర్ ఫర్ పీస్" (IFLAC) అధ్యక్షులు డా॥ అడా అహరోని అధ్వర్యంలో నూతన శాంతి సంస్కృతి అంతర్జాతీయ దినోత్సవం జులై 30వ తేదీన జరుపబడును. 'శాంతిని ఆశించినచో, శాంతి స్థాపనకు సిద్ధం కండి' అన్న ప్రాతిపదికన సామరస్య శాంతి సంస్కృతి పరిశోధన ప్రారంభమైంది.వివిధ దేశాలు, ప్రజల మధ్య అవగాహన కుదుర్చుటకు ప్రజలందరూ లింగ వివక్షత లేకుండా, స్త్రీలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అందరూ కలసికట్టుగా ఒక యుద్ధరహిత ప్రపంచాన్ని సృష్టించే ఒక విప్లవాత్మక శాంతి సంస్కృతికి సాహిత్యము మరియు కవిత్వము ద్వారా కూడా డా॥ అడా అహరోని ఒక పరిశోధనాత్మక వాదానికి నాంది పలికారు.

ఇంటర్నేషనల్ ప్రామిస్ క్లబ్ **(http//www.thepromiseclub.com)** సంస్థాపకుడైన కెర్రీ బౌడన్ నవంబర్ 30 వ తేదీని 'ప్రపంచ బాలల అంతర్జాతీయ వాగ్దాన దినోత్సవము'గా తన ప్రత్యేక కార్యాచరణ క్యాలెండర్‌లో **(http//my.calender.net/betterworld)** నిర్ణయించారు.

డా॥ మార్తా రాస్ డివిట్, అమెరికా దేశపు శాస్త్రవేత్త, నవంబర్ 11వ తేదీన 'అంతర్జాతీయ యుద్ధవిరమణ సంధి' (మొదటి ప్రపంచ యుద్ధానంతరము జరిగిన ఆయుధ విరమణ సందర్భముగా) దినోత్సవముగా నిర్ణయించారు. ఈమె డా॥ అడా అహరోనితో కలిసి మే నెల 15వ తేదీని 'సమన్వయ దినము' (రాజీ కుదుర్చుకునే దినము) గా పరిగణించుకున్నారు. పాలస్తీనా మరియు యూదులు అనుభవించిన దుర్భర పరిస్థితుల దృష్ట్యా, కాందిశీకుల స్థాయిని గుర్తిస్తూ, శాంతి, సామరస్య వాతావరణంలో సంఘర్షణల పరిష్కారము కొరకు మరియు మధ్య ఆసియాలో అహింసాత్మకంగా సంఘర్షణల పరిష్కారమునకై కృషి చేయాలని ఆకాంక్ష.

రోస్ లార్డ్ (అమెరికా) జనవరి 12వ తేదీన ఆకలి మరియు పేదరిక నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవముగా గుర్తించమన్నారు. న్యాయ విలువను గౌరవించుట వలన పేదరిక నిర్మూలన మరియు ఆర్థిక అసమానతల తొలగింపునకు దోహదపడుతుంది.

మా వెబ్ సైట్ **(http//www.peacefromharmony.org)** లో 2005లోనే సహ రచయితలు ఒక నూతన కార్యానికి శ్రీకారం చుట్టి, జూన్ 1వ తేదీని "అంతర్జాతీయ బాలల ప్రాధాన్యతా దినము"గా గుర్తించారు.

బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చుట వలన వారి విద్య, ఆరోగ్య, శాంతి మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసమునకు దోహదం కలుగుతుంది.

జూన్ 21వ తేదీని ప్రపంచ సామరస్య దినోత్సవముగా జరుపుకొని, సామరస్యాన్ని వ్యక్తిగతంగా మరియు సామాజికంగా అవగాహన చేసుకోవాలని మేము ఆశిస్తున్నాము. ఈ తరహా సామరస్యము మానవాళికి మరియు ప్రకృతికీ మధ్యకూడా ఉండాలి. అంతేకాక సామరస్య శాంతి ప్రపంచనిధికి జూన్ 21వ తేదీని విరాళాలు సేకరించే దినముగా పరిగణించాలని మా ఉద్దేశ్యము. యుద్ధాల నిరోధము మరియు సామరస్య శాంతి స్థాపనానికి కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అందుకొరకు ఐక్యరాజ్య సమితి అనుసంధానముతో అటువంటి నిధిని ఏర్పాటు చేసినచో శాంతి స్థాపనకు ఎంతో దోహదపడుతుందని మా ఉద్దేశ్యము. ప్రస్తుతము యుద్ధాలకు, ఆయుధాలకు వెచ్చించు కోట్లాది రూపాయలను 'సామరస్య శాంతి నిధి'కి తరలించినచో, 20 నుండి 40 సంవత్సరములలో శాంతి సామరస్యాలతో కూడిన 'వసుదైక కుటుంబము' స్థాపించ వీలగును.

గత 30 సం॥లుగా అధ్యక్ష పదవిని అలంకరించ్చి "మతం యొక్క భవిష్యత్తు: యుద్ధంనుండి నాగరికతల మధ్య శాంతి" అనే అంశంపై దృష్టి సారించిన ఆచార్య రుడాల్ఫ్ సైబర్ట్ (అమెరికా), ఆచార్య రైమన్ బచికా (జపాన్) మరియు డా॥ లియో సెమష్కోతో కలిసి జనవరి 1వ తేది ప్రపంచ మతాల స్వర్ణసూత్ర దినోత్సవంగా జరుపుకోవాలని సూచించారు. మతాల మధ్య చెలరేగుతున్న సామరస్యలోపము, హింస, ముఖాముఖి ఢీకొనే సంఘర్షణ, అన్యాక్రాంతము, అనుభవించదగిన శిక్షలకు విరుగుడుగా ఈ దినోత్సవం జరుపుకొనబడుతుంది. అన్ని మతాలవారు ఈ ప్రపంచ స్వర్ణసూత్ర దినోత్సవమును జరుపుకొనవచ్చును. కారణము స్వర్ణసూత్ర మూల భావన అన్ని మత ప్రవక్తలు తెలియచేశారు. అందరి మధ్య పరస్పర సుహృద్భావము, సామరస్యము నెలకొల్పుట. ఈ దినము విశ్వవ్యాప్తి విలువల నియమావళిని సూచించును.

అంతర్జాతీయ ఎస్పెరాన్టో అధ్యక్షులు రెనాటో కోర్‌సెటి మరియు లియో సెమష్కో సామరస్య కేలండర్‌లో డిసెంబర్ 15వ తేదీని అంతర్జాతీయ ఎస్పెరాన్టో దినంగా ప్రకటించారు. 1887వ సంవత్సరములో డా॥ ఝమెనాఫ్ అంతర్జాతీయ ద్విభాషా మాధ్యము ద్వారా భవిష్యత్తులో విశ్వవ్యాప్త అంతర్జాతీయ భాషను రూపొందించుటకు అంకురార్పణ చేశారు. భాషాపరమైన వివక్షతను నిలిపివేయు శుభోదయమది. శాంతి, సామరస్యము, సౌభ్రాతృత్వమును పెంపొందించు ప్రపంచ భాషను నేటి యువతకు పరిచయం చేసే మరియు భాషాపరమైన మానవ హక్కుల సంబరము జరుపుకొను శుభదినమది.

లియో సెమష్కో మార్చి 5వ తేదీని సామరస్య కేలెండర్‌లో ప్రపంచ క్షమాపణ దినంగా గుర్తించారు. క్షమాగుణము గొప్ప మానవతా విలువ. ప్రపంచంలోని మానవాళి తమ తప్పిదములకు, పక్షపాత ధోరణులకు, అవమానములకు క్షమాభిక్ష వేడుకోవాలి. పరస్పరము మనం చేసిన తప్పులను క్షమించుకొని, ప్రేమ నింపుకున్న గుండెలతో సామరస్యంతో ముందుకు సాగిపోవాలి.

డా॥ ఎవలిన్ లిండ్‌నర్ గారి అభిప్రాయము ప్రకారము డిసెంబర్ 10వ తేదీన మనము ఆచరించే ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల దినముగా అంతర్జాతీయ సమాన హుందాతనము, అందరికి సమాన హక్కులు మరియు అవమానాలను

అరికట్టే దినముగా ఆచరించాలి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనలో “మానవులందరు స్వేచ్ఛగా జన్మించారని, అందరికి హుందాతనములో సమానత్వము కలదని”, అందరు సమానంగా మానవ హక్కులు అనుభవించుటకు అర్హులు. ఈ విధానము ఆధునిక సమాచార యుగంలో హుందాతనముతో కూడిన సామరస్య సమాజాల స్థాపనకు మూలస్తంభము.

టెటియోనా సెలుటీనా జనవరి నెల 10వ తేదీని ప్రపంచ బాలల భావప్రకటన దినంగా పరిగణించమని సూచించారు. ఈ దినము బాలలు, పెద్దలు, ప్రభుత్వము, పార్లమెంటు సభ్యులు అందరూ పరిపూర్ణ శాంతి, సామరస్య జీవితానికి అంకితమై కృషి చేయాలి. వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రపంచ బాలలు తోటి బాలలతోను, పెద్దలతోను బహిరంగముగా, నిర్భయముగా బాలల యెడల పెద్దల బాధ్యత, బాలల పాత్ర గురించిన చర్చలు జరగాలి. అంతేకాక సెలుటీనా మే 31వ తేదీని ప్రపంచ దానధర్మ దినంగా జరపాలని, (బాలల రక్షణ, ప్రాధాన్యతను గుర్తించే అంతర్జాతీయ దినోత్సవమునకు ముందుగా) ఆ దినమున ప్రప్రథమముగా ప్రపంచములోని శ్రీమంతులు, ధనికులు తదితరులు బాలల అవసరాలను ఆదుకోవాలి. నిస్సహాయ బాలలకు తగిన ఆర్థిక సహాయం, నైతిక మద్దతు అందించాలి.

1996వ సంవత్సరములో “ప్లానెట్ 3000” (3000 సంవత్సరములో భూగోళము) ను రూపొందించిన తల్‌గట్ అక్బషెవ్ వారి సహాయకులు నినా గోన్చరోవా మరియు క్లాడ్ వెజొవ్‌లు నాలుగు తేదీలను నిర్ణయించారు. ఆ దినములు పర్యావరణ పరిరక్షణ, మానవాళి చైతన్య స్రవంతి సంస్కృతి, భూమిమీద అన్ని జీవరాసులతో మానవాళికి గల అవినాభావ సంబంధము, సామరస్యతకు మద్దతునిచ్చి, విశ్వంలోని అన్నిటిలో తోటి సృష్టికర్తగా బాధ్యతాయుతంగా మెలిగే వైఖరిని జ్ఞప్తికి తెస్తాయి. ప్రపంచ నాగరికులు, ప్రపంచ ప్రజల ఐక్యత, భౌగోళిక సంస్కృతి విషయమును గుర్తు చేసే దినములు కొన్ని పరిగణింపబడుతాయి. ఉదాహరణ..

**22** మార్చి – సూర్య దినము, సూర్యుడు జీవము సృష్టించి, బేషరతైన ప్రేమకు ప్రతీక.

**10** జులై – స్వచ్ఛమైన నీటిదినము. స్వచ్ఛమైన నీరు మానవ నైజంలోని సహజమైన పవిత్ర ప్రవృత్తిని, నిష్పక్షపాత బాహాటవైఖరి, పారదర్శకత, స్వచ్ఛమైన సమాచారమునకు ప్రతీక. స్వచ్ఛమైన నీటికి బైకల్ (రష్యాలోని UNESCO వారిచే గుర్తింపు పొందిన ఒక ప్రసిద్ధ సరస్సు) ఒక చక్కటి ఉదాహరణ. బాలలు, పెద్దల మధ్య సహజ, స్వచ్ఛమైన, స్వేచ్ఛాయుత సంభాషణలద్వారా సామరస్యయుత శాంతి సమాజ స్థాపనకు నాంది పలకాలి.

**22** జులై – పర్వతముల ఆరాధనోత్సవ దినము. పర్వతము మానవ ఆత్మశక్తి అత్యున్నత శిఖరాలను అధిరోహించడము సూచిస్తుంది. మానవాళిలో నిద్రాణమైయున్న సృజనాత్మకతను మేల్కొలిపి, బాధ్యతాయుతంగా భవిష్యత్ జీవితములోనికి అడుగుపెట్టే దృక్పథాన్ని కల్పిస్తుంది. **1996** వ సంవత్సరమునుండి వార్షిక పర్వత వేదిక అల్‌టై దేశంలో జరుగుతున్నది. ప్లానెట్ **3000** నిపుణుల సంఘము దీనిని నిర్వహిస్తున్నది.

**24** జూన్ – వాయు దినము. వాయువు ప్రజలు–పరివ్రాజకుల యొక్క చిహ్నం, క్రొత్త జీవితాన్ని తెచ్చే, “వాయువు యొక్క మార్పులు”. వాయువు జీవితానికి ఊపిరి మరియు దాని అంతస్సారము. జూన్ మాసము రెక్కలదూత మెర్క్యురికి ప్రతీక. అమెరికన్ ఇండియన్‌లు జూన్ 24వ తేదీన ఈ వాయుదేవుడిని ఆరాధిస్తారు.

**3** సెప్టెంబర్ – భౌగోళిక సాంస్కృతిక దినము. మన గ్రహం యొక్క బాధ్యత మీద ఆధారపడినదే ఈ నవీన భౌగోళిక సంస్కృతి. శరీరము, జీవుడు, ఆత్మల త్రివేణి (3) సంగమమైన భూమి పరిరక్షణ దిశగా భూగోళ సంరక్షణ ప్రాధాన్యతగా జరుపుకొనే స్మృతి దినోత్సవము.

**9** సెప్టెంబర్ – ఈ దినము ప్రేమ, సామరస్యము, శాంతియుతమైన సమాజము అందలి నూతన చైతన్య శక్తికి "3 అండ్ 9 కింగ్‌డమ్" ప్రతీకగా ఆచరించబడుతుంది.

**17** అక్టోబర్ – ప్రపంచ పౌర దినము. 1993వ సంవత్సరము నుండి అంతర్జాతీయ ప్రపంచ పౌరుల విద్య సమావేశము అక్టోబరు మాసంలో జరుగును. ఇప్పటి వరకు ఈ సమావేశాలు 9 పర్యాయములు మాస్కో నగరంలో జరిగినవి. మరియు పదవ సమావేశము 17 అక్టోబరు 2005న సమర్ర నగరం (రష్యా) లో నిర్వహించబడినది. ఈ సమావేశాలు శాంతి సంస్కృతి, పరిధులు లేని ప్రపంచ సంస్థలైన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫర్ లైఫ్ మూవ్‌మెంట్, పబ్లిక్ యూనివర్సిటీ ఆఫ్ సివిల్ కల్చర్, ఫౌండేషన్ ఆఫ్ పబ్లిక్ డెవలప్‌మెంట్, ఫౌండేషన్ ఫర్ ది డెవలప్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్, సైబీరియన్ సెంటర్ ఫర్ యురేషియన్ ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో జరుగును. ది ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లానెటరీ సింథసిస్ ఫౌండేషన్ ఆఫ్ కల్చర్ ఆఫ్ పీస్ సంస్థ వారు ఈ సమావేశాలకు తగిన సహాయ సహకారాలు అందిస్తారు.

**19** అక్టోబర్ – రౌండ్ టేబుల్ దినము. మానవాళి మధ్య సౌభ్రాతృత్వము, సంస్కృతుల ఐక్యత, సమిష్టి సామరస్య సహకారమునకు ప్రతీకగా, 2005 సంవత్సరములో అక్టోబరు 19వ తేదీన అంతర్జాతీయ రౌండ్ టేబిల్ సమావేశములో "సంస్కృతుల ఐక్యత" మరియు ప్రపంచ పౌరులకు విద్యాశిక్షణ పరిధిలో పదవ సదస్సు జరిగినది.

**2** ఏప్రిల్ – అంతర్జాతీయ ప్రేమ, శారీరక, మానసిక అంగవైకల్యము కలిగిన ప్రపంచ బాలల ప్రాధాన్యత, వారి హక్కుల పరిరక్షణ జ్ఞాపకంగా ఆచరించమని డా॥ మైత్రేయి బర్ధన్ రాయ్ మరియు డా॥ సుబీర్ బర్ధన్ రాయ్ సూచించారు. వీరు కొల్‌కటా (ఇండియా) కు చెందినవారు.

జాన్ మెక్కోనెల్ మార్చి 21వ తేదీన ధరణి దినము (ఎర్త్ డే) గా మరియు అక్టోబరు 4వ తేదీని ఆశాదినముగా సామరస్య క్యాలెండర్‌లో గుర్తించి, ఆచరించమని సూచించారు.

ప్రఖ్యాత రష్యన్ ప్రొడ్యూసర్, ఐగర్ షడ్‌కన్ మార్చి 14వ తేదీని అమ్మమ్మ, తాతయ్యల దినముగా ఆచరించాలని, ఆరోజు మన తాత, ముత్తాతల యెడల మనకు గల కృతజ్ఞతా గౌరవాభివందనములు తెలుపవలెను.

రాబర్ట్ మరియు బార్బరా ముల్లర్ (**http://www.goodmorningworld.org/**) 'సంతోష దినము'ను జరుపుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే వీటిని పోలిన అంశాలు వచ్చే అవకాశం ఉంది.

ఇలాగే మరికొన్ని సూచించిన తేదీలతో సహా ఐక్యరాజ్యసమితి అంగీకరించిన అంతర్జాతీయ దినముల సారాంశము: స్త్రీ, ఆరోగ్యము, జ్ఞానము, శాస్త్రము, కళ, పర్యావరణము వగైరా ఒక కొత్త క్యాలెండర్ సృష్టికి సమాచార యుగం సామరస్య శాంతి సంస్కృతి పునాదులుగా నిలుస్తాయి.

| | | |
|---|---|---|
| **1 జనవరి** | - | సర్వమతముల స్వర్ణనియమావళి దినము. |
| **10 జనవరి** | - | పిల్లలకు ప్రసార మాధ్యమ దినము. |
| **12 జనవరి** | - | న్యాయదినము, ఆకలి మరియు పేదరిక నిర్మూలనా దినము. |
| **5 మార్చి** | - | మానవాళికి, దేశాలకు, మతాలకు మరియు నాగరికతలకు క్షమాపణ దినము. |
| **14 మార్చి** | - | తాతయ్యల, అమ్మమ్మల దినము. |
| **21 మార్చి** | - | ధరణి దినము. |
| **22 మార్చి** | - | సూర్య దినము. |
| **2 ఏప్రిల్** | - | అంగవికలులైన పిల్లల ప్రేమ, ప్రాధాన్యత మరియు హక్కుల దినము. |
| **1 మే** | - | భౌగోళిక ప్రేమ దినము |
| **15 మే** | - | సంఘర్షణలు, తగాదాలను సరిదిద్దుకొని రాజీపడే దినము. |
| **31 మే** | - | ప్రపంచంలోని  పిల్లల కొరకు దాతృత దినము. |
| **1 జూన్** | - | పిల్లల రక్షణ, ప్రాధాన్యత దినము. |
| **21 జూన్** | - | ప్రపంచ మానవాళి సామరస్య దినము. |
| **21 జూన్** | - | సామరస్య శాంతికొరకు విరాళాలు సేకరించే ప్రారంభ దినము. |
| **24 జూన్** | - | వాయు దినము. |
| **10 జులై** | - | స్వచ్ఛమైన నీటి దినము. |
| **22 జులై** | - | పర్వతముల ఆరాధనోత్సవ దినము. |
| **30 జులై** | - | శాంతి దినము యొక్క నూతన సంస్కృతి. |
| **3 సెప్టెంబర్** | - | భౌగోళిక సాంస్కృతిక దినోత్సవము. |
| **4 అక్టోబర్** | - | ఆశాజ్యోతి దినోత్సవము. |
| **17 అక్టోబర్** | - | ప్రపంచ పౌరుల దినోత్సవము. |
| **19 అక్టోబర్** | - | సమిష్టి చర్చల దినోత్సవము. |
| **11 నవంబర్** | - | యుద్ధ విరమణ దినము. యుద్ధ విరమణకు ఆయుధాలు విసర్జించుట |

30 నవంబర్ - అంతర్జాతీయ పిల్లల వాగ్దాన దినము.

10 డిసెంబర్ - అంతర్జాతీయ సరిసమానమైన హుందాతన దినము.

15 డిసెంబర్ - అంతర్జాతీయ ఎస్పెరాన్టో భాషా దినము మరియు మానవ హక్కులు, అవమానములను అడ్డుకొనే దినము.

? - సంతోష దినము.

+ ప్రపంచ అంతర్జాతీయ ఐక్యరాజ్య దినముల (UN International Days) ఆమోదము యొక్క సారాంశము ఈ వెబ్‌సైట్ www.UNmeditation.org లో పొందుపరచడమైనది.

ఈ నూతన శతాబ్దము మరియు సహస్రాబ్దిలో మేము మిమ్ములనందరిని ఆహ్వానించుచున్నాము. ముఖ్యముగా పిల్లలు మరియు యువకులు ఈ సామరస్య శాంతి సాంస్కృతిక క్యాలెండర్ చర్చలలో పాల్గొని తమ క్రియాశీల భాగస్వామ్యమును గుర్తించి, వారి వారి భావనలు తెలుపుటకు, క్రొత్త తేదీలను నిర్ణయించుటకు ముందుకు రావాలని మా ఆకాంక్ష. ప్రపంచ సామాజిక సామరస్యమును అనుసరించుట కొరకే ఈ సామరస్య క్యాలెండర్ పిల్లలతో మొదలై వారికోసమే స్థాపించబడినది. వివిధ జాతుల, కులాల మరియు ప్రపంచ నాగరికతలకు దీనిని ఒక సాధారణ క్యాలెండర్‌గా పరిగణించవచ్చు. ఇది మన ఐక్యతకు తోడ్పడి మన మధ్య అగాధాలు నిర్మూలించే విభిన్న సంస్కృతులు, యుద్ధాలకు అతీతంగా ఒక మార్పును సూచిస్తుంది. భావి తరాలవారికి ఈ సమన్వయ క్యాలెండర్‌ను అందించడం మన విధిగా భావించాలి. ఇక ముందెప్పుడు యుద్ధ సంస్కృతి, శత్రుత్వాన్ని సూచించే క్యాలెండర్లు మనలను విడదీయలేవని, ఈ సమన్వయ క్యాలెండర్ మనలను ఒక త్రాటిపై తెచ్చి పురోగతి వైపు పయనించేలా చేస్తుందని ఆశిస్తున్నాము.

మేము, సంతకాలు మరియు సభ్యుల (నూతన సభ్యులు మరియు వారి వివరణలు) కొరకు ఒకవైపు, మా తరము యొక్క ప్రతినిధులు ఎవరైతే పిల్లలు, యువత మరియు ముందు తరాల వారి బాధ్యతలను గుర్తిస్తారో వారు మరొకవైపు, పిల్లలు, యువత ఎవరైతే యుద్ధభావనతో కాక సామరస్యతతో శాంతిని ఆపేక్షిస్తారో వారిని మరొకవైపు ఉంచి వారికొరకు మా చిరునామాను ఎల్లవేళలా అందుబాటులో ఉంచుతాము.

అంతర్జాతీయ వ్యవస్థలైన UN, UNESCO, UNICEF మరియు ఇతరులకు మరియు జాతీయ ప్రభుత్వముల ద్వారా సూచనలను స్వీకరించుటకు మా సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. శాంతి ప్రతిపాదనల కొరకు వారి సహకారము ఆశిస్తూ వారు మా సామరస్య శక క్యాలెండర్ ద్వారా ఐక్యతా విలువలను పొందగలరని మా ఆశ.

**మే 9, 2006**

# 4. సామాజిక సామరస్యము యొక్క బహుళ వాదము

# శాంతి సంస్కృతి క్యాలెండరు మరియు దాని సిద్ధికి మార్గాలు

# 'ధరణి దినము' (Earth Day) యొక్క సంస్థాపకుడు – తొంభై ఒక్క సంవత్సరముల వయస్కుడైన జాన్ మెక్కోనెల్

## భవిష్యత్తు పై ఆశ

## భూగోళము మీద భవిష్యత్తు జీవితము ఆశాజనకంగా ఉందా?

## ఆశా నక్షత్రము

ఆశా నక్షత్రము (Star of Hope) 'ఆశకు' చిహ్నంగా ఆకాశంలో భూగోళ భావిజీవితానికి ప్రతీకగా ఒక కాంతివంతమైన "నక్షత్రము"ను ప్రవేశపెట్టగలిగితే అది ఎంతో గొప్ప విషయము.

భగవంతుని ఉనికి, మరణానంతరము మనము ఏమౌతాము అన్న ప్రశ్నలకు మనకు అంతుపట్టని మర్మము ఎదురౌతుంది. ఈ ప్రశ్నలకు నా వద్ద సమాధానము లేదు. కాని "ఇప్పుడు"; ఇక్కడ ప్రస్తుత వాస్తవిక ప్రపంచంలో నిజాయితీతో నిండిన నిస్వార్థ ప్రేమ లేదా సృజనాత్మక పరహితత్వము (Creative altruism) అందరికి హితకరమైనది. భూమిమీద ప్రజలందరికి శ్రేయోదాయకమైనది. ఈ వైఖరితో కూడిన విచార ధోరణి, పరహిత ప్రేమ ప్రకటన ముందుతరాల వారికి జీవితమును గురించి నిష్పక్ష భావంతో పరిశీలించడానికి దోహదకారి అవుతుంది.

అమెరికా రాష్ట్రపతి జార్జి బుష్ మరియు ఇతర పశ్చిమదేశ నాయకులు వారు ఏ విధంగా మతస్ఫూర్తితో, ఏసుక్రీస్తు ప్రభువు ప్రేమను చాటి చెప్పడం చూస్తే నాకు అదో అంతుపట్టని విషయంగా అనిపిస్తుంది. ఒకవైపున క్రీస్తు ప్రేమను ఉటంకిస్తూ, మరొక వైపున యుద్ధవ్యూహాలకి, మారణాయుధాల తయారీకి కోట్లాది డాలర్లు ఖర్చుచేయడము, తద్వారా శత్రువులను అస్తి పంజరాలుగా మార్చివేయడము చూస్తే నాకు అంతుపట్టని ఆశ్చర్యము వేస్తుంది. నిజానికి గతంలో క్రైస్తవ నాయకులు శత్రువులను మిత్రులుగా క్రీస్తు ప్రేమతో మార్చిన విధానమును తలచుకుంటే, ఈ నాటి కుహనా రాజకీయ నాయకులు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అనిపిస్తుంది. ప్రచారమునకు, ఆచరణకు ఏ మాత్రము పొంతన లేదు.

ప్రేమ మరియు విశ్వాసములతో సంఘర్షణలను అహింసాయుతముగా పరిష్కరించుకోవచ్చును, తీర్మానించు కోవచ్చును. చరిత్రలో ఇది సాధ్యమనే నిరూపణలు వున్నవి. నా జీవితములో, నా విషయములో ఇది సాధ్యమని నిరూపణ అయింది.

## 4 అక్టోబరు ప్రపంచ అవకాశము
## భూగోళముపై శాంతియుత ప్రగతికి ఉత్తమమైన మార్గము

1957 వ సంవత్సరములో నేను నడిపే నార్త్ కెరోలీనా "టో వ్యాలి వ్యూ" వారపత్రికలో సంపాదకీయమునకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. మానవాళికి ఆశాజనక చిహ్నంగా, మెరిసే "ఆశానక్షత్రంగా" రోదసి లోనికి ఒక ఉపగ్రహమును పంపాలని, ఆ ఉపగ్రహము ప్రతిరాత్రి భూగోళము చుట్టూ పరిభ్రమిస్తూ, మెరుపులా వెలుగును ప్రసరించాలని, ఆ వెలుగు ఆశావెలుగు అని ఆ సంపాదకీయ సారాంశము.

అక్టోబర్ 4వ తేదిన "స్పుత్నిక్" (Sputnik) అనే ఉపగ్రహము రోదసి లోనికి ప్రప్రథమంగా ప్రవేశపెట్టబడింది. నిజానికి ఆరోజు సెయింట్ ఫ్రాన్సిస్ విందు దినము (ఫీస్టు డే) అన్న సంగతి పత్రికా ప్రపంచము మరచిపోయింది. ఈ కృత్రిమ ఉపగ్రహమును ఋషిసమానుడైన సెయింట్ ఫ్రాన్సిస్ శుభ విందు దినమున నాస్తికవాదమును బలపరిచే సోవియట్ రష్యా దేశము రోదసిలోనికి ప్రవేశపెట్టింది! ఒక విధంగా కృత్రిమ ఉపగ్రహమును ప్రవేశపెట్టుటకు తేదిని నిర్ణయించిన రష్యన్ బహుశా గుప్త క్రైస్తవుడై ఉండాలి. ఇది యాదృచ్ఛికము కాదనిపిస్తుంది.

నా స్వాధ్యాయనము మరియు ప్రార్థన ధ్యాన జీవితములో నాకు స్ఫురించినది మానవాళికి అన్ని సంస్కృతులు, నాగరికతలు గల ప్రపంచ ప్రజలందరికి నచ్చిన ఒక సామాన్య ధ్యేయం (common purpose) అవసరమని ప్రపంచములో యుద్ధాలు, అన్యాయాలు తెలిపే భయంకర సంఘటనలు ఇక ముందు జరుగకుండా, ఈ భీభత్స వాతావరణమునకు స్వస్తి చెప్పుటకై, అన్నిదేశాల ప్రజలను ఏకత్రాటిపై నడిపించే ఒక సామాన్య లక్ష్యం ఎంతైనా అవసరము.

రోదసిలోనికి ప్రయోగ నిమిత్తమై పంపిన కృత్రిమ ఉపగ్రహముల వలన ఈ ఉపరితలమునుండి, మన భూగోళమును, దాని వింత సౌందర్యమును రోదసీ యాత్రికులు (astronauts) దర్శించగలిగారు. రోదసినుండి క్రిందకి చూచినచో మన ఒకే ఒక అందమైన భూమిమీద అన్ని దేశప్రజలు ఒకే మానవ కుటుంబంగా కనిపిస్తారు.

యుద్ధపిపాసకు బానిసలమై, హద్దులులేని కోరికలతో, దురాశతో మనం భూగోళమును మరియు మానవాళి యొక్క భవిషత్తును దాదాపుగా భ్రష్టు పట్టించాము. ఈ విషపరిణామాలను అడ్డుకోవాలనే ఆవేదన ఎందరికో కలుగుతోంది....సాహసోపేతమైన సంతోషజీవితానికి మనము తప్పక "మారాలి" అనే దృఢ సంకల్పము చిగురిస్తోంది.

## అక్టోబర్ 4 వ తేది పరిష్కారము
## సెయింట్ ఫ్రాన్సిస్ ప్రశాంతి ప్రార్థన

ప్రభూ! నీ ప్రశాంతికి నన్నొక ఉపకరణముగా చేసుకో
ద్వేషమున్న చోట, నన్ను ప్రేమ బీజాలు నాటనీ!
గాయమైన చోట ... క్షమ,
సందేహమున్నచోట ... విశ్వాసము,
నిరాశ ఉన్నచోట ... ఆశ,
చీకటి ఉన్నచోట ... వెలుగు,
మరియు దు:ఖము ఉన్నచోట ... సంతోషము.
ఇతరులు నాకు ఉపశమనము కలిగించాలని ఆశించక,
నేనే వారిని ఓదార్చుటకు ప్రయత్నించేలా,
ఇతరులు నన్ను అర్థం చేసుకోవాలని కోరక,
నేనే వారిని అర్థం చేసుకునేలా,
ఇతరులు నన్ను ప్రేమించాలని కోరక,
నేనే ఇతరులను ముందుగా ప్రేమించేలా
తెలుసుకునేలా వరము ఇవ్వు ప్రభూ!
ఇవ్వటము ద్వారా పొందగలుగుతాము,
ఇతరులను మన్నించుటవలన మన్నింపబడుతాము
మరియు అహంకారము మరణించిన నాడు
అమృతమయ జీవితములో పుడతాము.

సెయింట్ ఫ్రాన్సిస్ "ప్రశాంతి ప్రార్థన" ప్రపంచములోని ఏదేశ మతము, సంస్కృతి వారికైనా స్ఫూర్తిదాయకము. రోదసీ ప్రయోగాల పథకము (Space Programme) క్రింద అక్టోబర్ 4, 2007 వ సంవత్సరములో "ఆశానక్షత్రము" అనే ఉపగ్రహమును రోదసీలోనికి ప్రవేశపెట్టే ప్రయత్నానికి శ్రీకారం చుట్టాలి. ఇది మానవాళి రోదసీ ప్రయోగాల 50 వ వార్షిక ఉత్సవ సందర్భము. సెయింట్ ఫ్రాన్సిస్ తన ప్రశాంతి ప్రార్థనలో తెలిపిన ప్రపంచశాంతి స్థాపనకు ప్రపంచ ప్రజలందరి దృష్టిని ఆకర్షించుటకు ఈ ఆశానక్షత్రము (ఉపగ్రహము) దోహదకారి కాగలదు. (www.earthsite.org)

# రుడాల్ఫ్ సైబర్ట్

## స్వర్ణ నియమావళి (The Golden Rule)

ఆధునికత తొలిదశ నుండి అత్యాధునిక మలిదశ లోనికి మార్పు చెందుతున్న ఈ కాలవ్యవధిలో, ధార్మిక, లౌకిక ఘనములు, ఆత్మ దర్శనము మరియు స్వయంప్రతిపత్తి హేతువాదము, విశ్వాసము మరియు విజ్ఞానముల మధ్య బహిరంగ, నిష్పక్షపాత తార్కికవాదము వలన, ధార్మిక మరియు లౌకిక మనోవైఖరిగల వ్యక్తుల మధ్య, విశ్వసించేవారు, విజ్ఞులమధ్య సహకారము ఏర్పడి, ప్రపంచ విలువల నియమము (World ethos) గల వ్యవస్థాపనకు కృషిచేయుటకు వీలగును. ప్రపంచములోని హిందూ, క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ, చైనీయుల మతాలన్నింటిలోని స్వర్ణ నియమావళి (Golden Rule) ఆధారంగా ప్రపంచ విలువల వ్యవస్థాపనను నిర్మించవచ్చును. హిబ్రూ ధార్మిక చట్టము, మతప్రవక్తల, ఖురాన్, నూతన నిబంధన బైబిల్ మున్నగు మతగ్రంధాలలో ఈ స్వర్ణ నియమావళిని పొందుపరచారు. అంతేకాక విజ్ఞులు మరియు మానవతావాదులు ప్రపంచ విలువల నియమావళి ఆచరణకు అన్ని మతములలోను అంగీకరించబడిన ఈ స్వర్ణ నియమావళిని (Golden Rule) పునాదిగా స్వీకరించవచ్చును. స్వర్ణ నియమావళి మూలాధారంగా విలువలతో కూడిన ఉమ్మడి విశ్వకుటుంబ వ్యవస్థ స్థాపనకు అందరూ కృషి చేయవచ్చును.

చైనీయుల మత సంప్రదాయంలో, స్వర్ణనియమావళిని ఈ విధంగా తెలిపారు :
ఇతరులు నీకు ఏది చేయడము ఉచితము కాదని తలుస్తావో, అది నీవు ఇతరులకు చేయకు.

హిందూమత సంప్రదాయంలో స్వర్ణ నియమావళి వివరణ :
విధి నిర్వహణ సారము : ఇతరులు ఏది చేయుటవలన నీకు బాధ కలుగునో, అది నీవు ఇతరులకు చేయకు.

బౌద్ధుల మత సంప్రదాయంలో స్వర్ణ నియమావళి వివరణ :
ఏ అవస్థ వలన నాకు ప్రశాంతముగా ఆహ్లాదకరముగా వుండదో, ఆ అవస్థ ఎదుటివానికి కూడా ఆహ్లాదకరంగా ఉండదు. నాకు ప్రశాంతత, ఉల్లాసము ఇవ్వని స్థితిని, ఇతరులకు కలగాలని నేను ఎలా కోరగలను?

జైనమత సంప్రదాయంలో స్వర్ణ నియమావళి వివరణ :
తనను ఇతరులు ఏ విధంగా చూడాలనుకుంటాడో, తన ఎడల ఇతరులు ఏ విధంగా ప్రవర్తించాలనుకుంటాడో, తాను కూడా ఆవిధంగా అన్ని జీవరాశుల ఎడల ప్రవర్తించాలి.

యూదుల మత సంప్రదాయంలో స్వర్ణ నియమావళి వివరణ :
ఇతరులు నీకు ఏది చేయకూడదని అనుకుంటావో, అది నీవు కూడా ఇతరులకు చేయరాదు.

క్రైస్తవ మత సంప్రదాయంలో వివరించబడిన స్వర్ణ నియమావళి వివరణ :
అన్నిటా ఇతరులు నీకేమి చేయాలని ఆశించెదవో, అది నీవు ఇతరులకు చేయాలి.

ఇస్లాం మతములో స్వర్ణ నియమావళి వివరణ :
తనకు తాను ఏది ఆశించుతాడో, తనతోటి సహచరునిలో అదియే ఆశించువాడు మాత్రమే నిజమైన విశ్వాసకుడు.

ప్రపంచ ప్రధాన మతాలలోని మానవత్వాన్ని ప్రతిబింబించే స్వర్ణ నియమావళి ప్రాథమిక సూత్రం ఆధారంగా వెలువడిన నాలుగు నైతిక మార్గదర్శిక సూత్రాల ఆధారంగా ప్రపంచ ప్రశాంతి భవిష్యత్తు (Future III) కు ప్రత్యామ్నాయ విధానము గ్రహించగలము.

**నాలుగు నైతిక నిర్దేశిక సూత్రాలు**

1. నీవు హత్య చేయరాదు, హింసించరాదు, పీడించరాదు, గాయపరచరాదు (మాటలద్వారా, చేతల ద్వారా, ఆలోచనల ద్వారా ఇతరుల మనసులను గాయపరచరాదు) ఏ జీవినీ హింసించరాదు; హత్య చేయరాదు. ఆశావహ దృష్టితో చూసిన ఈ నైతిక నిర్దేశిక నియమావళి సూత్రము, జీవితము ఎడల నీకు భక్తిభావము వుండాలని తెలుపుతోంది. జీవితాన్ని గౌరవించాలి. మరణ సంస్కృతికి బదులు "జీవించు-ప్రేమించు" సంస్కృతికి కట్టుబడి ఉండాలి.

2. నీవు అబద్ధము ఆడరాదు, మోసగించరాదు. కుయుక్తులకు, దొంగ వ్యూహములకు పాల్పడరాదు. కపట జూదము వంటి దుశ్చేష్టలకు బానిస కారాదు. ఈ నిర్దేశిక నియమావళిని అనుసరించి నీ మాటలు మరియు చేతలు నీతివంతముగా, సత్యయుతంగా వుండాలి. సత్యవర్తన మరియు సహనమునకు కట్టుబడివుండాలి. సత్యమునకు బద్ధుడవై సహనముతో ప్రవర్తించాలి.

3. నీవు అపహరించరాదు, దొంగిలించరాదు, లంచము తీసుకొనరాదు, భ్రష్టాచారమునకు, అవినీతికి స్వస్తి చెప్పాలి. ఆశావహదృష్టితో చూసిన, ఈ నిర్దేశకము తెలుపునది ఏమనగా నీవు నియమ నిబద్ధతలతో మాలిన్య రహిత సంస్కృతికై కట్టుబడి ఉండాలి.

4. నీవు లైంగిక అత్యాచారాలకు పాల్పడరాదు, మోసగించరాదు, అవమానపరచరాదు, అగౌరవపరచరాదు. ఆశావహదృక్పథంతో చూసిన ఈ నియమావళి తెలిపేది; మీరందరు పరస్పరము ఒకరి నొకరు ప్రేమించి, గౌరవించుకోవాలి. స్త్రీ, పురుషులు సమానముగా పరస్పరము గౌరవించుకుని, భాగస్వామ్యంతో మెలిగే సంస్కృతికి నిబద్ధులై యుండాలి.

## రైమన్ బచికా

### శాంతి క్యాలెండర్ ఆవశ్యకతకు హేతువు

భావితరాలవారికి ఉపయుక్తంగా శాంతి మరియు సామాజిక సామరస్యమును పెంపొందించే క్యాలెండర్‌ను పొందుపరుచు ఆవశ్యకతను డా॥ లియో సెమష్కో నొక్కి వక్కాణించారు. 20వ శతాబ్దపు భయాందోళనలు, హింసాకాండలను ప్రత్యక్షంగా చూసి, ప్రాణాలతో గట్టెక్కిన మిగిలిన వారిలో మేమున్నాము. ప్రంచమంతటా రమారమి

**187** మిలియన్ల మంది యుద్ధజ్వాలల్లో కాలిపోయారు. (హోబ్స్ బామ్, E. An Age of Extremes: The Short History of the Twentieth Century 1914-1994. London: Penguin Books, 1994). మన తోటివారి మరణం కళ్ళారాచూసి, తద్వారా పొందిన బాధ, ఆవేదన, మానసిక వ్యధ వర్ణించరానిది. అది ఒక భయంకర పీడకల. ఎప్పటికైనా ఈ మానవాళి యుద్ధ భీభత్సంనుండి, మారణహోమంనుండి గుణపాఠాలు నేర్చుకుంటుందా? ఈ మానవ వెర్రితనానికి పగ్గం వేయాలంటే, మనమంతా ఎంతో శ్రమించాలి. భవిష్యత్తు వారసులైన యువతకు స్ఫూర్తినివ్వాలి. ఈ మారణహోమ నివారణకై యువతీ యువకుల పాత్ర కీలకమైనది. భవిష్యత్తు వారిచేతిలో వుంది. రెండవది, శాంతి క్యాలెండరు తయారుచేసి, ప్రతిరోజు ప్రపంచ శాంతి వాతావరణం గురించి గుర్తుచేసుకోవాలి. మనము ఆచరించే సంబరాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. (We are what we celebrate by Amitai Etzioni and Jared Bloom: subtitle:Understanding Holidays and Rituals-Paperback Dec 2004).

శాంతి క్యాలెండర్‌ను తయారు చేయుటలో గల కారణము తేటతెల్లమైనా, దాని ఆవశ్యకతను మానవతా విలువలు మరియు ప్రతీకవాదం (Symbolism) నేపథ్యంలో పరిశీలిద్దాము. విలువలు, ప్రతీకలు (Symbols) చేతన, అచేతన మానసిక అవస్థలలో మానవులను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి.

విలువలు అనగా జనుల ఆశయాలు, ఆకాంక్షలు తెలిపేవి. వివిధ రీతులలో జనులకు తృప్తినిచ్చేవి. ఉదా॥ ఆర్థిక భద్రత, శారీరక ఆరోగ్యము, సౌందర్యము, ఆనందము, సామాజిక పేరు ప్రతిష్టలు, వ్యక్తిగత నిజాయితి, స్వాతంత్ర్య ఇచ్ఛ, స్నేహం, ప్రేమ. ద్రవ్యమును ఒక విలువగా చూచు ఉద్దేశము ద్రవ్యము, మాధ్యము (Medium) గా మన అవసరములను తీర్చుటకు ఉపయుక్తము. కాని మూలభూత విలువలకు ద్రవ్యమువలె మార్పిడిలేదు. ఒక నిర్దిష్టమైన తృప్తిని ఇవ్వటము వలన విలువలను ఆకాంక్షిస్తాము. కాలానుగుణంగా వివిధ విలువలను మానవులు ఆకాంక్షించెదరు. నిజానికి మనలోనే వివిధ ఆకాంక్షలమధ్య వైరుధ్యమును సామరస్యముతో సరిచేయడము కష్టమైన పనే. వ్యక్తి మస్తిష్కములోని వైవిధ్యమైన ఆకాంక్షలను సామరస్య త్రాటిపై తెచ్చుట కష్టతరమైనపుడు, మరి సామూహిక లేదా ప్రాపంచిక ఆకాంక్షల మధ్య సామరస్యము కలిగించుట ఇంకెంత కష్టతరమో కదా!

విలువైన వాటికి రూపకల్పన చేసి, చిత్రీకరించి చూచుకొనుటయే చిహ్నరూప భావప్రకటన (Symbolic Expression) చిహ్నరూప చిత్రీకరణ సంతృప్తికి సంకేతము. మానవాళి జాతీయ ధార్మిక సంస్కృతులు, దేశ జాతీయ పతాకాలు, ఒక మానవ జాతిని సూచించే వేషధారణ, ముసుగులు, గడ్డములు, బోడిచేయించుకున్న తలలు వగైరా.. ఒక మానవజాతికి సంబంధించిన స్త్రీ, పురుషుల సంఘీభావమునకు సంకేతము. సామాన్య అనుబంధములు, కలిసిమెలిసి వున్నామనే ఐక్యతా భావములు ఈ చిహ్నరూప ప్రకటనల ద్వారా వ్యక్తమౌతాయి. మత పరమైన కర్మకాండలు, వైవాహిక శుభకార్యములు, ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవ ఊరేగింపు ఉత్సవములు, ప్రపంచ బంతి ఆట (సాకర్) పోటీల ఉత్సవాలు వగైరా వివిధ విలువల సంబరాల సంకేతాలు. ఫ్యాషన్ ప్రదర్శనలు శారీరక సౌందర్యము, సొగసరితనము ప్రస్ఫుటింప చేస్తాయి. సౌందర్య ఆవిష్కరణ ఈ వస్త్రధారణ ప్రదర్శనల ప్రధాన ఉద్దేశ్యము.

విలువలు, వాటి చిహ్నరూప సంకేత ప్రదర్శనల నేపథ్యంలో చూసిన, ప్రపంచశాంతి మరియు గొప్ప సామాజిక సామరస్య స్థాపనకు అవసరమైన విలువలను మానవాళికి ఆవిష్కరింపచేయుటలో మతము ముఖ్యపాత్ర వహించగలదని పిస్తుంది. మానవాళి ఆనందమునకు మూలకారణమైన కొన్ని సామాన్య మతపరమైన విలువలను, కష్టతరమైనా,

కాలానుగుణంగా మలచుకోవటము, వాటి ప్రాధాన్యతను తెలియచేయడము అవసరమనిపించును. ఏ చిహ్నాములు ఏ విధంగా ఉపయోగించాలనే విషయములో మతములు సందిగ్ధావస్థలో పడ్డాయి. ప్రతి మతము తనకు విశిష్టమైన ధార్మిక చిహ్నాములను, కర్మ కాండలను, ఉత్సవాలను, వేడుకలను మరియు సంబరాలను కాపాడుకోవాలి. అన్ని మతాల మధ్య సామాన్య ప్రతీకలు ఉండాలనుకోవడము సమంజసము కాదు. మతపరమైన వైవిధ్యత మానవ సంస్కృతి సంపదను సూచించును. వైవిధ్యతలో ఐక్యతను చూచుటకు ప్రయత్నించాలి. మతాలు వేరైనా అన్ని మతాలు ఆచరించే కొన్ని సాంప్రదాయాలను ఏర్పరుచుకోవచ్చు. ఉదాహరణకు, కామన్ క్యాలెండర్‌లో ఒక తేదీని నిర్ణయించి అన్ని మతాలవారు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ స్వర్ణ నియమావళి దినము లేదా ప్రపంచ శాంతి దినము లేదా ప్రపంచ ధార్మిక ధన్యవాదము తెలిపే దినము జరుపుకొనవచ్చు. ఈ విధంగా మత సామరస్యము, ప్రపంచ శాంతికి గాను, అన్ని మతముల వారు కలసి జరుపుకొనే కొన్ని తేదీలను క్యాలెండర్‌లో గుర్తించవచ్చును. ప్రపంచ శాంతికి చేసే ముఖ్య ప్రయత్నాలలో ఇది ఒకటి. ఈ సామరస్య ఉత్సవ దినములు అందరూ జరుపుకోవటము వలన, సుహృద్భావము, ఐక్యతాభావము, సామాన్య విశ్వాసము పెంపొందును. వేలాది, లక్షలాది మంది విశ్వాసశక్తిని, ప్రపంచ శాంతి మరియు మానవాళి సామరస్యము అనే భావనలవైపు సమిష్టిగా మరలించుటవలన, మనమందరము ఆశించే విశ్వశాంతి స్థాపనకు అనువైన మార్పులు రాగలవు. (మరిన్ని వివరాలకు Bachika గారి "Towards Harmony in the Religious Sphere: Focus-ing on Symbolizations and Values." అనే గ్రంథాన్ని పరిశీలించండి.
http://www.peacefromharmony.spb.ru/?cat=en_c&key=24)

## హెరాల్డ్ బెకర్

## ప్రేమ మరియు సామరస్యము

ప్రతి క్షణము మన హృదయంలో స్థావరమైయున్న స్వార్థరహిత ప్రేమశక్తిని గుర్తించుట వలన, మన జీవితయాత్ర ఒక క్రొత్తమలుపు తీసుకుంటుంది. ఈ అవగాహన వలన జీవితమును ఒక నూతన వైఖరితో చూడటమే కాక, దానిద్వారా వ్యక్తిగత ప్రశాంతత, నైసర్గిక సామరస్యము, చెమటోడ్చి కష్టించిన సంపదను పొందగలము. ఈ క్రొత్త మనోవైఖరితో, అవధులు లేని, షరతులులేని, నిస్వార్థమైన ప్రేమను వ్యక్తపరుచుట వలన, సమాజ రూపురేఖలనే మార్చివేయవచ్చును. ఈ విశ్వప్రేమశక్తి భావప్రకటన వలన నిత్యజీవితంలో వేసే ప్రతి అడుగు, మనము కలుసుకునే ప్రతి వ్యక్తిని ప్రభావితము చేయగలదు.

ఈ నిస్వార్థ, బేషరతు ప్రేమశక్తిని ఎరుకతో గుర్తించుట వలన, స్వార్థరహిత ప్రేమ స్ఫురణలో ఉండుటవలన, మనలోని నిద్రాణమైయున్న సృజనాత్మక శక్తి మేల్కొలపబడుతుంది. అంతే కాక మనము అసంపూర్ణులము అనుకొనిన భావన స్థానములో మనకు పరిపూర్ణులకున్న ఆత్మస్థైర్య భావన తలెత్తుతుంది. ఈ విశ్వప్రేమ మరియు జ్ఞానము వలన వైవిధ్యమయ ఆలోచనలు, అవగాహనలు, వైవిధ్యమైన ప్రపంచముల మధ్య గల అగాధములకు వారధి వేయబడుతుంది. అంతేకాక అన్నిటిలోని అంతర్గత చైతన్యంలో, అందరి మధ్యగల అవినాభావ సంబంధము గురించిన అవగాహన ఏర్పడేలా చేస్తుంది. స్వార్థరహిత, బేషరతు, విశ్వప్రేమ సాధ్యము కాదన్న అపోహను తొలగించి, అంతఃశాంతిని, సంశయ రహిత అవగాహనను కలిగిస్తుంది.

మనమెవరము? మన చర్యలు, ప్రతిచర్యలకు కారణమేమి? వ్యక్తులు, సంఘటనలు మనకు అనుకూలంగా, ప్రతికూలంగా స్పందించుటకు కారణమేమి? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకుట వలన, మానవాళి ముఖవైఖరితో మనలను దర్శించుకొనుటకు ప్రయత్నిస్తాము. ప్రేమ ఒక్కటే అయినప్పుడు అందరి ముఖపుటద్దములలో మన ఆత్మ ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఇతరులకు బాధను కలిగించిన, ఆ బాధలో మనమే ప్రతిబింబింపబడతాము. ఇతరుల నొప్పి మన నొప్పిగా, ఇతరులను కోపగించుకొనిన, మనలను కోపగించుకొనిన రీతిన భావిస్తాము. మనలోని భావములే ఇతరుల మనోముఖ దర్పణములో ప్రతిబింబముగా అగుపించుతున్నవని గ్రహిస్తాము. మన చర్యలకు ఇతరుల స్పందనయే ప్రతిచర్య. ప్రకృతిలోని ఈ చర్య, ప్రతిచర్యలను, బింబ, ప్రతిబింబములను గుర్తిస్తాము. ప్రకృతి నాశనము మన వినాశనముగా గ్రహిస్తాము. ప్రకృతి సుందరి సౌందర్యమే మన సౌందర్యమని భావిస్తాము. అదే విధంగా మన వ్యక్తిత్వములో ప్రకటితమవ్వని ప్రతిభాపాటవములు మన పిల్లలలో ప్రకటితమవ్వడం చూసి సంతోషిస్తాము. పిల్లల నవ్వులలో మన సంతోషపు ప్రతిబింబాన్ని చూస్తాము. పైకి కనబడే ఈ యాదృచ్ఛిక భావ ప్రకటనలు మన గతంలోని భావప్రకటనకు మనం చేసిన ప్రయత్నమా? 'ప్రేమ'యే ప్రశ్న. దానికి జవాబు ప్రేమయే అని నిరంతరం మనకు జ్ఞాపకం చేయబడుతుంది. ఇతరులలోని ప్రేమను గుర్తించాలంటే ముందుగా మనలోని ప్రేమను గుర్తించాలి. గతమును వీడిననాడు, గడిచిపోయిన దినములను మరిచిననాడు, ప్రస్తుత వర్తమాన కాలంలో నూతన వాస్తవ ప్రపంచాన్ని నిర్మించుకొనగలము. భయానికి బదులు ప్రేమను, ద్వేషమునకు బదులు కరుణను, వేర్పాటుకు బదులు ఐక్యత, యుద్ధమునకు బదులు శాంతిని ఎంపిక చేసుకొనుటవలన, మానవాళి ఆలోచనా విధంలో క్రొత్తమార్పు తీసుకురాగలము. మన ఆత్మ ప్రేమ స్వభావానికి ఒక క్రొత్త ఒరవడి తీసుకురాగలము.

**లియో సెముష్కో**

## చతుర్విధ సమాజశాస్త్రము (Tetrasociology)

### సమాచార సంచాలక సమాజ సామరస్య శకమునకు సముచితమైన సామాజిక సిద్ధాంతము

ప్రతి నాగరిక దేశములోను సంవత్సరములో కొన్ని తేదీలను చారిత్రాత్మక ముఖ్య సంఘటనలను స్మరించుకొనుటకు, సంబరాలు చేసికొనుటకు నిర్దేశిస్తారు. క్యాలెండర్‌లో సూచించిన ముఖ్య తేదీలు మన సాంస్కృతిక విలువలను గుర్తుచేస్తాయి. పాశ్చాత్య దేశాలలో ప్రాముఖ్యత సంతరించుకున్న చారిత్రాత్మక సంఘటనల తేదీలు సంవత్సర క్యాలండర్‌లో గుర్తు పెట్టుకుంటారు. స్థానిక, ప్రాంతీయ, జాతీయ, ప్రపంచయుద్ధాలు, వాటి నేపథ్యంలో జరిగిన జాతీయ దేశ విమోచన విప్లవాలు, ముఖ్యంగా 17వ శతాబ్దంలో ప్రారంభమైన పారిశ్రామిక సమాజాల యుగము, అది నష్ట భయాలతో కూడుకున్న సమాజములుగా (Ulrich Beck, 1992) విస్తరించి 20వ శతాబ్దపు మధ్య కాలము వరకు జరిగిన చారిత్రక సంఘటనలు క్యాలెండర్‌లో ముఖ్యమైన తేదీలుగా గుర్తించబడ్డాయి. ఇవి దేశ స్వాతంత్ర్య సిద్ధికి సంబంధించిన చిరస్మరణీయ సంఘటనలు. సాయుధ సంఘర్షణ వలన సాధించిన స్వాతంత్ర్య సంస్కృతి సంబరంగా వార్షిక క్యాలెండర్‌లో పొందుపరచిన ముఖ్య తేదీలలో జరుపుకుంటారు. సంవత్సర క్యాలెండర్‌లో ఇంచుమించుగా ప్రతిరోజు మానవ చరిత్రలో సాధించిన విజయోత్సవ దినముగాను లేదా విప్లవాలు, యుద్ధాలు, వాణిజ్య పరమైన పోటీయుద్ధాల వలన జరిగిన విపత్కర సంఘటనలను సంస్మరణ దినములుగా పరిగణిస్తాము. నిజానికి ప్రతిదినము ప్రపంచములో జరిగిన విప్లవములు, యుద్ధాలు, స్వాతంత్ర్యసిద్ధి, సాయుధ దళాల విజయాలు, వాయు, భూమి, సముద్ర సైన్యాల జయకేతాలకు గుర్తింపుగా,

సంబరాలు, స్మారక దినాలు జరుపుకుంటాము. ప్రతి సంఘటనను దానికి సముచితమైన సైన్యకవాతులను మేళతాళాలతో స్మరించుకుంటాము.

పారిశ్రామిక నష్టభరిత సమాజాలు ప్రతిరోజు యుద్ధానికి సంసిద్ధమౌతుంటాయ్ము అందువలన ఆ దేశాలలోని సంవత్సర క్యాలెండర్‌లో సైనిక ప్రాముఖ్యత గల సంఘటనలకు ప్రాధాన్యత ఇస్తాయి. అందువలన శాంతికన్నా, యుద్ధ సంస్కృతి ఆ దేశాలలో ప్రబలి ఉంటుంది. దీనికి హేతుబద్ధమైన కారణము : శాంతిని కోరుకుంటే, యుద్ధానికి నడుం బిగించాలి. స్వేచ్ఛా సంస్కృతి – యుద్ధ, ఉగ్రవాద, హింసాత్మక సంస్కృతుల అణచివేతకు ప్రతీకగా మారింది. పాశ్చాత్య నాగరిక దేశాలలోని పారిశ్రామిక నష్టభరిత సమాజాలు యుద్ధసన్నిద్ధతకు కావలసిన సైనిక దళాల ఖర్చులు, అణ్వాస్త్రాల నిల్వలను పెంచుటకు అయ్యే ఖర్చులతో బరువు మోస్తున్నాయి. అంతేకాక అణుబాంబుల వలన ప్రాణాలు కోల్పోయే భీతి, సైనిక బలగాలు జరిపే యుద్ధ భీభత్సం వలన అమాయకులైన యువకులకు ప్రాణనష్టము వాటిల్లే భయానక ఘట్టాలు ఎదురౌతున్నాయి. యుద్ధాలకు సైనిక దళాలమీద పెట్టే విపరీత వ్యయభారంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు తలమునకలౌతున్నాయి.

20వ శతాబ్దపు రెండవ భాగంలో, పారిశ్రామిక నష్టభరిత సమాజాలలో, ప్రపంచ సమాచార సమాజము ఉద్భవించినది. ఇది పురోగామిస్థాయిలో సామరస్యవంతము కావచ్చును. సామరస్య పూరిత సమాచార సమాజము పారిశ్రామిక నష్టభరిత సమాజాలలోని స్వాతంత్ర్యము మరియు సాంకేతిక రంగములో సాధించిన విజయాలను కాపాడుతుంది. అంతేకాక ఆ సమాజంలోని విధ్వంసక ప్రవృత్తులను తొలగించి, సర్వమానవ సామరస్యము, (నూతన) సమాచారము పంచుకొనుటలో పరస్పర సహకారము, శాశ్వత శాంతి మొదలగు విలువలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ నూతన సంస్కృతి ప్రస్తుత సంస్కృతిలో శుభసూచకమైన అంశముల మీద ఆధారపడి వుంటుంది. క్రమేణా వివిధ నాగరికతలను అవి సాధించిన విజయాలను సమన్వయపరుస్తుంది. నూతన సామాజిక ప్రాధాన్యతలు, విలువలను ప్రవేశపెడుతూ, ఉత్తర, దక్షిణ మరియు తూర్పు, పశ్చిమ దేశాలు సామాజిక సామరస్య నూతన వ్యవస్థను నెలకొల్పడానికి దోహదకారి అవుతాయి. ఈ నూతన వ్యవస్థ సమన్వయము, పొందిక, విచారణాత్మక చర్యల మీద ఆధారపడి, వైవిధ్యములన్నిటిని సమతుల ఐక్యతావేదికపై తెచ్చుటకు ప్రయత్నించును. (Critical Social Theory 2003 పుస్తకములో క్రెయిగ్ కాల్‌హౌన్ సాంస్కృతిక విభేదాలు మరియు వాటి చారిత్రాత్మక అర్థాల గురించి పరిశోధించి వ్రాయబడినది). అటువంటి నూతన వ్యవస్థ సామరస్య శాంతియుత వ్యవస్థ అయివుండి, సామాజిక సముదాయాలు, మానవజాతి లక్షణములను సమతులస్థితి యందు పిల్లల భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇస్తూ నిలకడ కలిగివుండుటకు ప్రయత్నించును. ఈ సామరస్య సమాచార సమాజంలో (Harmonious Information Society) పిల్లలు, వారి భవిష్యత్తు మూలాధారముగా, శాంతియుత, ఐక్యతా వ్యవస్థ స్థాపనకు కృషి చేయబడును.

వివిధ మానవజాతి సమాజాలు, నాగరిక వ్యవస్థలను సమీకరించి ఏర్పరిచే సామరస్య వ్యవస్థలో పురాతన నాగరికతల విశిష్టతను కాపాడుతూ, వాటిమధ్య సమతూలనము, సామరస్యము ఏర్పరచే ప్రయత్నము జరుగును. అన్ని నాగరికతలలోను సామాజిక సామరస్యము అనే ఆదర్శమునకు సంబంధించిన అవగాహన అగుపిస్తుంది. భారతీయులలోను, స్వజాతి ఆఫ్రికన్ వాసులలోను, తావుమావు చేయు తత్వచింతనలోను, బౌద్ధమతములోను ఈ ఆదర్శమును గురించిన ఆలోచన, అవగాహన అగుపించును. తూర్పు ఆశియాదేశాల తత్వచింతనలో "సామరస్యము"ను

గురించిన చింతన కనబడును అని ప్రొఫెసర్ రిచర్డ్ నిస్‌బేట్ (2005) పరిశీలనలో తెలిసినది. ఇది (సామరస్యము) తూర్పు మరియు దక్షిణ దేశాలలోని మూలభూత సంస్కృతిలో నిబిడీకృతమైన అంశము. పాశ్చాత్య దేశాలలో ప్రసిద్ధకవి హోమర్ కవితలలో ఈ భావన (సామరస్యము) తొంగిచూస్తుంది. అంతేకాక ఈ "సామరస్య" భావన మేధావులైన పైథాగరస్, ప్లేటో, అరిస్టాటిల్ తత్వచింతనలలోను, తత్వవేత్త లెబ్‌నిట్జ్ తత్వ విచారములోను, యూరోపునందు ప్రసిద్ధికెక్కిన సాంస్కృతిక పునరుజ్జీవన (Renaissance) శతాబ్దములోను అగుపించును. కాని, పారిశ్రామికంగా వేగవంతముగా అభివృద్ధిచెందుతున్న యూరోప్ మరియు అమెరికా దేశాలలో "సామరస్య" భావనకన్నా "స్వేచ్ఛా" భావనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వటము గమనిస్తాము. ఇప్పటికీ పాశ్చాత్య నాగరిక దేశాలలో "సామరస్య" భావన మానవ మస్తిష్కంలో మెదలుతూనే ఉంది. అత్యంత వేగంగా దూసుకుపోతున్న ఈ నాటి సమాచార సమాజ యుగంలో "సామరస్యము" నాగరికత సమాజముల పునాది మరియు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రపంచ సామరస్య దినము చరిత్ర క్యాలెండరులో గుర్తించబడుతుంది. ఈ చారిత్రాత్మక శక క్యాలెండర్ లో "సామరస్య" దినోత్సవముతో పాటుగా, ఇతర ముఖ్యమైన మానవతా విలువలు: శాంతి, ప్రేమ, న్యాయము, అన్ని మతములు తెలిపిన స్వర్ణ నియమావళి క్షమాపణ, స్వాతంత్ర్యము, సమానత్వము, సౌభ్రాతృత్వము, సంతోషము మొదలగు విలువలకు ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. భావిజీవిత వారసులైన శిశువులు, యువతీ యువకుల మనోవైఖరులు ఈ మానవతా విలువలలో రూపుదిద్దుకోవాలి.

సామాజిక మద్దతు లోపించుట వలన సామరస్యతకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతులు కొద్దిపాటిగా తూర్పు మరియు అధిక శాతం పశ్చిమ దేశాలలో సాకారము పొందగలిగాయి. కేవలం సామరస్య సమాచార సమాజములలో ఈ సామాజిక సామరస్య భావన రూపుదాల్చుటకు అవసరమైన సమగ్ర సహజ సామాజిక మద్దతు లభించడము గమనించవచ్చు. ఈ విధంగా సాకారము నొందుటకు నాలుగు స్థాయిలలో నేను వర్గీకరించిన సమాజ వ్యవస్థలో సంభవించుట కనిపించును. ఈ నాలుగు స్థాయిలలోని జనాభా కలిసికట్టుగా పనిచేసి సమిష్టి సమాజ వ్యవస్థ స్థాపనకు దోహదకారి అవుతారు. సామరస్యయుతంగా సహజీవనము సలిపే వర్గముల మధ్య సామరస్య సంస్కృతి అభివృద్ధి చెంది, పిల్లల భవ్య జీవన భవిష్యత్తు ప్రాతిపదికగా, ప్రపంచ సామరస్య సమాజ వ్యవస్థ నిర్మాణము జరుగును. సామరస్య సామాజిక వ్యవస్థలో ఉన్న భౌగోళిక వర్గాల స్వభావమును గురించి నాలుగు స్థాయిల సమాజశాస్త్ర సిద్ధాంతము (Tetrasociological Theory) లో వివరించబడినది. పాశ్చాత్య చింతనకు సంబంధించిన భౌగోళిక వర్గసమాజాలు మరియు తూర్పు దేశాల "సామరస్య" భావనల సంగమము ఈ నాలుగు స్థాయిల సమాజశాస్త్ర సిద్ధాంతములో కనిపించును. ఈ చివరి తలంపు మన తరాల వారిచే వివిధ ప్రసంగాలలో ప్రవేశ పెట్టడమైనది. ఎ. గిడ్డెన్స్ (1990), ఎల్. స్క్లార్ (1991), ఆర్. రాబర్ట్‌సన్ (1992) మూడు సామాజిక క్షేత్రాల గురించి వర్ణించారు. యు.బెక్ (1998) మరియు జి. టెర్న్‌బార్న్ (2002) నాలుగు క్షేత్రాల గురించి, ఎ.అప్పాదొరై (1996) ఐదు క్షేత్రాల గురించి వర్ణించుట జరిగినది. సుదీర్ఘ చర్చలపై http://www.peacefromharmony.org/docs/2-1_eng.pdf వెబ్ సైట్‌లో టెట్రాసోషియాలజీ గురించిన, సామాజిక క్షేత్రవిభజన సిద్ధాంత వివరాలు తెలుసుకోవచ్చు.

ఆస్తి లేదా సంపద ప్రాతిపదికగా విభజించబడిన ఉన్నత, మధ్యతరగతి, కార్మిక వర్గ విభజన కాక, ఇందులో క్షేత్రవర్గాల మధ్య సామరస్య ఆవశ్యకతను చూపుతూ, పిల్లలు మరియు యువతకు ఆదాయ వ్యయముల అంచనా (బడ్జెట్) కేటాయింపులో పెద్దపీట వేయబడును. పిల్లలు మరియు యువత క్షేత్రములో, అత్యధిక సమాచార సంబంధిత అవసరములు, సామర్థ్యములు మరియు సామరస్య సమాచార సమాజ స్థాపనకు అవసరమైన సంభావ్య (Potential) సామర్థ్యములు కలిగి వుండును. ఏ మేరకు పిల్లలు సమాచార క్షేత్రములో అవగాహన కలిగి వున్నారు అనే

అంశము సామరస్య సమాచార సమాజంలోని పిల్లల ప్రతిభ వారి నైపుణ్య నాణ్యతలను సూచించును. ఈ నూతన సామరస్య సంస్కృతిలో (దానినే "క్షేత్ర సంస్కృతి" అని కూడా అనవచ్చును) పారిశ్రామిక క్షేత్రముకన్నా, సామాజిక క్షేత్రము, ముఖ్యంగా భావిపౌరులైన పిల్లల సామర్థ్య, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడము జరుగుతుంది. ఈ నూతన సామరస్య వ్యవస్థలో, సైనిక మరియు పారిశ్రామిక సంకీర్ణ క్షేత్రములకు కాక విద్య, వైద్యము ప్రాధాన్యతల సామాజిక రంగాలపై దృష్టిపెట్టడం జరుగుతుంది. www.peacefromharmony.org/docs/2-4_eng.pdf వెబ్‌సైట్‌లో పిల్లల ప్రాధాన్యత గురించిన మరిన్ని అంశములను తెలుసుకోవచ్చు.

సమన్వయానికి సంబంధించిన ఈ సంస్కృతి క్షేత్రవర్గాల్లో ప్రజాస్వామ్య శక్తికి చెందిన ఒక నూతన విభజనకు ప్రోత్సాహం కలిగిస్తుంది. ఈ ప్రజాస్వామ్యంలో లేదా ''క్షేత్రీయ ప్రజాస్వామ్యం''లో http://peacefromharmony.org/?cat=en_c&key=13, అన్ని జనాభా సమూహాలు గణతంత్ర ఎన్నికల్లో సరియైన పద్ధతిలో ప్రవేశం పొందగలుగుతాయి. సమన్వయ సంస్కృతి అనేది తల్లిదండ్రుల ద్వారా ప్రయోగించబడే ఓటుహక్కును పిల్లలకు కలిగిస్తాయి. ఇవి వారి తల్లిదండ్రులు, తాతయ్య నాయనమ్మలు, గురువులు, వైద్యులు, సలహాదారులు మరియు సంరక్షకులతో దగ్గర సంబంధాలు పెంపొందించుకోవడానికై, సమూహాల ద్వారా 'పిల్లల ప్రాధమికత' కొరకు ఆశ్రయం యొక్క సంభావ్యమైన ఆధారాన్ని కల్పిస్తాయి. ఈ సమూహాలు, చెప్పుకోదగిన ఏ దేశ జనాభాలోనైనా, పిల్లల సహితంగా, **50%** నుండి **80%** వరకు మిళితమై ఉంటాయి. ఈ విధంగా ఈ సమన్వయ సంస్కృతిలో పిల్లలు, యువకులు మరియు రాబోయే తరాలవారి రక్షణ కొరకు శాంతి అహింసలపై ప్రత్యేకంగా నొక్కి చెప్తూ, ప్రజాస్వామ్యం నిమిత్తం ఒక దృఢమైన ఆధారాన్ని సృష్టిస్తుంది. పిల్లల ప్రాధమికత కూడా సంస్కృతి ఆధారంగా విభజించబడిన వర్గాల మధ్య సహకారం మరియు సమన్వయాల ద్వారా ధార్మిక, నైతిక మరియు జాతిపరమైన ఘర్షణల్ని తొలగించడానికై సహాయపడుతుంది. సమన్వయ సంస్కృతికి సంబంధించిన ఈ శక్తులు పిల్లల నిమిత్తం వారి జీవితాన్ని మరింత మెరుగు పరచే విషయంలో ఎప్పుడు నొక్కి చెప్తుందో, అప్పుడు ఇవి పేదరికాన్ని శాశ్వతంగా ఉంచే షరతులకై ఆర్థిక ఔచిత్యాన్ని ప్రధానంగా తీర్చిదిద్దుతాయి. క్షేత్ర (స్ఫియర్) వర్గాలు మరియు పిల్లల ప్రాధమికతపై ఆధారపడిన సమన్వయ సంస్కృతి, సమన్వయానికి చెందిన సామాజిక ఆదేశాలకై అవసరమైన ముందస్తు కోరికలు ఉత్పన్నం చేస్తాయి. ఇవి చతుర్విధ సమాజశాస్త్రము తన సైద్ధాంతిక స్పష్టీకరణను అంటే పోస్ట్ ప్లూరలిస్టిక్ సామాజిక తత్వాన్ని దర్శిస్తాయి. (పోస్ట్ ప్లూరేలిజమ్ వ్యతిరేకించదు కాని ప్లూరేలిజమ్ తత్వాన్ని బలోపేతం చేసి, వృద్ధిపరుస్తుంది). సంస్కృతి యొక్క నిర్మాణాత్మక స్వభావాన్ని జేఫ్రీ అలెగ్జాండర్ తన "సామాజిక జీవితానికి అర్థం: ఓ సామాజిక శాస్త్రం" **(2003)** అనే గ్రంథంలో వివరించారు.

ఈ విధంగా, చతుర్విధ సమాజశాస్త్రములో క్షేత్ర వర్గాల సామాజిక సమన్వయాన్ని - హైసొసైటీ యొక్క ప్రాకృతిక షరతు రూపంలో అవగతం చేసుకోవడం జరిగింది. పిల్లలపై 'ప్రాధమికత' ఉంచడం అనేదానికి అర్థం సమస్తమైన పనుల సామాజిక సమన్వయం పొందడం. తల్లిదండ్రుల ద్వారా ప్రయోగించబడే పిల్లల ఓటు హక్కులకు సంబంధించి అవసరమైన చట్టాన్ని తయారు చేయడం ద్వారా దీన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. తల్లిదండ్రులు, ప్రధానంగా యువత మరియు భావి తల్లిదండ్రులు మరియు వారితోబాటుగా దగ్గర సంబంధం పెట్టుకున్న సామాజిక వర్గాలు (ఉపాధ్యాయులు, వైద్యులు మరియు శిశు సంరక్షకులు) కూడా మేల్కొని ఒక సమన్వయాత్మక, విద్యాప్రణాళిక మరియు మీడియాలో విస్తృతమైన ప్రబోధం ద్వారా వారి ఓటుహక్కు తో పాటు విశ్వ మరియు స్థానిక (ప్రతిదేశంలో) సామాజిక ఉద్యమాల ద్వారా వచ్చే ఒత్తిడికి లోనవుతారు: "ప్రపంచంలో పిల్లలకు ప్రాధాన్యతను ఇవ్వడం". వివరణల

కొరకు సెక్షన్ **10**, విషయసూచిక పే.నెం.**10-8** చూడండి. http://www.peacefromharmony.org/?cat=en c&key=121. హైసొసైటీ యొక్క సామరస్య సంస్కృతిలో ప్రాథమిక భూమిక, సామరస్య శకానికి చెందిన మన క్యాలెండర్‌లో పిల్లలకు సంబంధించి ప్రధానమైన తేదీల నుండి ఎక్కువ శాతం వారి ప్రేమ, రక్షణ, ప్రాథమిక సమాచారం (కమ్యూనికేషన్స్) ప్రతిజ్ఞ మొదలైనవి ప్రతిబింబిస్తాయి. చతుర్విధ సమాజశాస్త్ర దృష్టిలో ఈ క్యాలెండర్ సామాజిక అస్మిత (జీవితం) యొక్క నూతన నాణ్యత మరియు సమన్వయాత్మకమైన శాంతిని - క్షేత్ర (స్ఫియర్) వర్గాలు మరియు సమాజంలో పిల్లల ప్రాధాన్యత ద్వారా లభించినది వ్యక్తం చేస్తుంది.

మన సామరస్య శకానికి సంబంధించి సామరస్య సమాచార సమాజం దిశగా (హైసొసైటీ) పొందేందుకై ఇవి ప్రజలను, మతాలను మరియు నాగరికతలను కలుపుతాయి.ఈ క్యాలెండర్ వ్యతిరేకములైన పారిశ్రామిక నష్టభరణ సమాజాలతో ముడిపడియున్న అనేక క్యాలెండర్‌లకు ప్రత్యామ్నాయం. ఇది మనుష్యులను, మతాలను మరియు నాగరికతలను విడదీస్తుంది. అలాగే ఘర్షణలలోను, కలహాలలోను చిక్కుకున్న వారిని అమరులుగా చేస్తుంది. గత **2000** సంవత్సరాల ప్రాచీన శకాలకు చెందిన క్యాలెండర్‌లలో ఎక్కువ శాతం యుద్ధాలు మరియు జయాలతో నిండి ఉన్నాయి. కాని మన నూతన సామరస్య శక క్యాలెండర్ రాబోయే తరాలకు యుద్ధాలు, భయము, పేదరికము మరియు అవమానాలను నివారించగల యదార్థమైన హామీలను అందిస్తుంది. యుద్ధ సంస్కృతులు, క్యాలెండర్‌లను గత కాలంలోనే వదిలివేయడం జరిగింది. వర్తమానంలో సామాజిక సమన్వయానికి చెందిన నూతన సంస్కృతి, ఆదేశాలు మరియు క్యాలెండర్‌లు వాటి స్థానాన్ని గ్రహిస్తాయి. చతుర్విధ సమాజశాస్త్రము సమన్వయాత్మక, సామాజిక ఆదేశం కొరకు ఒక మూలాధారాన్ని అందించి దాని స్వరూపం, భూమిక, లభించే కాలం మరియు షరతులను వివరిస్తుంది. **2500** సంవత్సరాల క్రితం జీవించియున్న ప్రాచీన తత్త్వవేత్త అయిన ప్రోటాగరస్ అభిప్రాయపడినట్లుగా మనిషి విషయాలద్వారా అంచనా వేయబడతాడు. మరియు విషయాలు మనిషిని అంచనా వేస్తాయి. అప్పుడు చతుర్విధ సమాజశాస్త్రము నుండి మనం ఒక సంఘటన చెప్పవచ్చు : మానవతను కొలిచేది సమన్వయమైతే, సమన్వయమనేది మానవతను కొలిచేదిగా రూపొందుతుంది. అలాగే విలోమంగాను అది రూపుదిద్దుకోగలుగుతుంది. ఈ కొలత గనుక ఏదైనా ఒక ఉన్నత వర్గాలలో ప్రారంభమై ఒక రూపుదిద్దుకుంటే, అపుడు అది విశ్వ, బహు దృక్కోణములతో కూడిన, సూచనాత్మకమైన మనిషి గుణాలను కొలిచే కొలబద్దగా అవుతుంది. ఈ కొలత యొక్క విశిష్టమైన ప్రమాణం ఒక సామరస్య శక క్యాలెండర్, నాఉపన్యాసంలో ప్రస్తావించబడిన యోచన (ప్రాజెక్టు). చతుర్విధ సమాజశాస్త్రము, దీని వివిధములైన శాంతిమయ తేదీలను ఒక సామరస్య పూర్ణత్వంలో కలుపుతూ ఈ క్యాలెండర్ నిమిత్తం దీనికి ఒక సముచితమైన సామాజిక తత్వాన్ని అందిస్తుంది.

భవిష్యత్తులో మానవ చరిత్రను రెండు యుగాలుగా విభజించడం జరుగుతుంది : సమన్వయ యుగం (స.యు-h.e.) మరియు పూర్వ సమన్వయ యుగం (పూ.స.యు-b.h.e.) లేదా దాని చరిత్రే ప్రస్తావించడం జరగదు. జాన్ మెక్కోనెల్ రాసిన దాని ప్రకారం: "మనిషి నడవడిలో గనుక ముఖ్యమైన మార్పులు జరగని పక్షంలో మానవ చరిత్ర త్వరలోనే ముగుస్తుంది" (www.earthsite.org). చతుర్విధ సమాజశాస్త్రము యొక్క సామాజిక దర్శనం సూత్రీకరణలో దేన్నైతే నేను కనుగొన్నానో దాన్నిబట్టి నాకేం విశ్వాసం ఏర్పడిందంటే సామాజిక అసామరస్యంతో బాటు మన ముందస్తు నిశ్చితాభిప్రాయాలతో కేవలం మార్పుద్వారా ఇటువంటి ప్రముఖమైన మార్పు ఒక సమాచార యుగంలో సామాజిక సామరస్య పరమైన ప్రాకృతిక ఆదేశాలను పూర్తిగా స్వంతం చేసుకొనుటకై చోటు చేసుకుంటుంది.

## సంక్షిప్తంగా

ఈ "సామరస్య శక క్యాలెండర్" నోబుల్ శాంతి బహుమతికై ప్రతిపాదించబడిన చారిత్రక, అపూర్వమైన బహుళ సంస్కృతీమయమైన మరియు శాంతిమయ యోచన అని చెప్పవచ్చును. ఇది సామరస్య శకానికి ప్రారంభం. 'స్వర్ణయుగం' వలెనే ఇది సంపూర్ణ మానవ చరిత్రలో ప్రజల స్వప్నంగా ఉండేది. సామరస్య శక క్యాలెండర్, సామరస్య శాంతి యొక్క సంస్కృతికి సంబంధించిన మొదటి యోచన. మన పిల్లలు, ఆ పిల్లల పిల్లలు మరియు రాబోయే అన్ని తరాల కొరకు ఒక కొత్త అనుకూలమైన కార్యక్రమాన్ని కూడా ఇది ప్రారంభిస్తుంది. మే 2005 లో మేము వెబ్‌సైట్ ద్వారా ప్రారంభించిన "ప్రపంచంలోని పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలి" అనే ఒక శాంతిమయమైన సమన్వయకారక ప్రపంచ ఉద్యమం యొక్క ఆదర్శమైన మరియు విశ్వదృష్టిగా రూపొందిన ఈ క్యాలెండర్ సత్ఫలితాన్ని ఇవ్వడం ప్రారంభించింది. ఈ క్యాలెండర్ సామరస్యాన్ని బలపరుస్తూ, ఒక సర్వోన్నతమైన నైతిక మరియు సామాజిక ఆదర్శాన్ని నిర్మిస్తుంది. ఇది సమాచార సమాజం యొక్క ఒక నూతన సంస్కృతిని ప్రేరేపిస్తూ, దానిని ప్రోత్సహించగలిగే మరియు శాశ్వతమైన శాంతి అభివృద్ధిని స్థిరపరుస్తుంది.

## సహ-రచయితల ఉపన్యాసం

"తమతమ పుత్రులు మరియు పౌత్రుల భాగ్యంతో ముడిపడియున్న ప్రపంచంలోని ప్రజలందరిన్నీ మేము యువతకు సంబంధించి చేసిన మా ఉపన్యాసంలో సంతకాలు చేసి, ప్రోత్సహించడానికై వారిని స్వాగతిస్తున్నాము".

## మేము

1) ప్రపంచంలోని అన్ని విద్యాలయాలు, విశ్వవిద్యాలయాల్లో "సామరస్య శక క్యాలెండర్" పై ఆధారపడియున్న సామరస్య శాంతి సంస్కృతి అనే ప్రత్యేక విద్యా విషయాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదన చేస్తున్నాము.

2) ఐక్యరాజ్య సమితి (U.N.O.) లో సామరస్య శాంతి సంస్కృతి యొక్క అంతర్జాతీయ సంస్కృతీ విశ్వవిద్యాలయం ఒక దాన్ని స్థాపించాలనే ప్రతిపాదన చేస్తున్నాము. ఈ విశ్వవిద్యాలయం ఇతర విద్యాలయాలు, విశ్వవిద్యాలయాల నిమిత్తం సమర్థులైన ఉపాధ్యాయులను తయారు చేస్తుంది. ప్రపంచంలోని ప్రతి ఒక్క దేశంలో ఈ రకమైన విశ్వవిద్యాలయం స్థాపించడానికై ఇది ఒక నమూనాగా ఉంటుంది. సామరస్య శక క్యాలెండర్ పిల్లల్లో శాంతి విద్యా దక్షతను మరియు నూతన నాణ్యతను ఉత్పన్నం చేసే మొట్టమొదటి విద్యాపరమైన యోచన. బాల్యంనుండే నేర్పే సామరస్య విశ్వవిలువలను మరియు శాశ్వత శాంతిని పిల్లలు పెంపొందించగలరని ఈ క్యాలెండర్ నిశ్చయపరచుకుంటుంది. ఈ శాశ్వత శాంతి బాల్యదశనుండే సామరస్య వాతావారణంలో విద్య నేర్చుకున్న వారి విషయంలో మాత్రమే పెంపొందుతుంది.

– సామాజిక సమన్వయ విలువల్ని మరియు విశ్వసమాచార సమాజంలో ఐకమత్యమైన, శాంతిప్రియ ఆదేశాల రూపంలో పిల్లల ప్రాధాన్యత విషయంలో సహకరించి భాగస్వాములయ్యే ప్రతివ్యక్తికీ ఇదే **మా పిలుపు.** ఈ సహకారం

కొరకు మేము మా అంతర్జాతీయ వెబ్‌సైట్ - ఎ న్యూ కల్చర్ ఆఫ్ పీస్ ఫ్రం సోషల్ హార్మొనీ అండ్ చిల్డ్రన్స్ ప్రయారిటీ http://www.peacefomharmony.org అనే వేదికను అందుబాటులోనికి తెచ్చాం. ఈ సైట్ ప్రపంచమంతటినుండి సామాజిక సామరస్యానికై అనుకూల బీజాల సేకరణ మరియు ఆచరణాత్మకమైన మాధ్యమాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సైట్ (site) ఫిబ్రవరి **2005** నుండి ప్రారంభించి నేటివరకు **32** దేశాలకు సంబంధించిన **165** మంది సహ రచయితలను సంఘటితపరచింది. ఆ స్నేహపూర్వకమైన మరియు నిర్మాణాత్మకమైన వాతావరణంలో సామరస్య శక క్యాలెండర్ మరియు ఇతర ప్రధానమైన యోచనలు ఆవిర్భవించాయి. కాబట్టి మీ దగ్గర పిల్లల నిమిత్తం ఉపయోగపడే సామరస్య శాంతిమయమైన భావనలు మరియు సామరస్య విద్యాపరమైన యోచనలు గనుక ఉంటే, మీరుకూడా మా సైట్‌లో ఒక పేజీని నిర్మించి దాని కార్యకలాపాల్లో పాలు పంచుకోవచ్చు.

- రెండు మూడు సంవత్సరాల్లో మా ఉపన్యాసం యొక్క ఆధునీకరించబడిన ప్రతి (edition) సామరస్య శక క్యాలెండర్ మరెందరో రచయితలను, సంస్కృతులను మరియు భాషలను సంఘటితపరుస్తుందని **ఖచ్చితంగా బావిస్తున్నాము.** దీనిలో చేరాలని కోరుకునేవారు, దయచేసి డా॥ లియోసెమష్కో గారి పేరిట leo44442006@yandex.ru ఒక ఈ-మెయిల్ పంపగలరు. కృతజ్ఞతలు.

సంవత్సరంలోని ప్రతిదినాన్ని ఒక సామరస్య శాంతిని పెంపొందించే ఉత్సవదినముగా, స్మారకోత్సవంగా మరియు ప్రేరణావర్ధక దినోత్సవంగా చేయాలని, తద్వారా యుద్ధము, శతృత్వము మరియు అవమానాలకు చోటు ఉండదని, ఉండకూడదని **మేము దృఢంగా అభిలషిస్తున్నాము.**

అక్టోబర్ **6, 2006**